Sweken
WE ARE HIRING !!
➢ NET Developers
➢ Data Entry
INTERESTED CANDIDATES PLEASE SEND YOUR RESUME TO MAIL: careers@sweken.com PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 152 విశాఖపట్నం, 27 మార్చి 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైసీపీ మెడకు మద్యం ఉచ్చు!

- సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోనూ భేటీ
- ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తున్న మద్యం కుంభకోణం
- కీలక నిర్ణయం దిశగా ఏపీ ప్రభుత్వం?



**అమరావతి:** వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. దీనిపై కీలక నిర్ణయం తీసుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో జరిగిన మద్యం కుంభకోణంపై టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్‌సభలో మాట్లాడుతూ, రూ.4వేల కోట్లకు పైగా విదేశాలకు తరలించారంటూ ఆరోపణలు చేశారు. మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. తాజాగా బుధవారం సీఎం చంద్రబాబుతో ఆయన సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో మద్యం కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందనే చర్చ జరుగుతోంది. కాగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం కుంభకోణం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్లమెంటులో ఆ వ్యవహారం గురించి ఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రస్తావించిన తర్వాత రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కుంభకోణం ఫలితంగా 2019- 24 మధ్య కాలంలో రూ.18,860 కోట్ల నష్టం జరిగిందని లెక్కలతో సహా వివరించారు. పాదర్శకత లేని వ్యాపార పద్ధతుల ద్వారా వైసీపీ నేతలు 20వేల కోట్లు ఆదాయాన్ని ఆర్జించారని ఆరోపించారు. ఈ కుంభకోణంపై ఈడీ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ఆ తర్వాత ఎంపీ లావు హోంమంత్రి అమిత్‌షాను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. హోంమంత్రి అమిత్‌షానే ఎంపీని తన కార్యాలయానికి రప్పించుకుని మాట్లాడారని సమాచారం. ఈ కుంభకోణంపై పూర్తి వివరాలను ఆయన ఆరా తీసినట్లు తెలిసింది. బుధవారం ఉదయం అమరావతికి చేరుకున్న ఎంపీ లావు కృష్ణదేవరాయలు సీఎం చంద్రబాబును కలిసి ఢిల్లీలో జరిగిన పరిణామాలపై వివరించారు. ఈ నేపథ్యంలో ఈ మద్యం కుంభ కోణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదో ఒక కీలక నిర్ణయం తీసుకుం టారని భావిస్తున్నారు.

### ఈడీ ప్రవేశం?

ఏపీ మద్యం కుంభకోణంలో ఈడీ ఎంటరవుతుందని సమాచారం. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో మద్యం కుంభకోణాలు ప్రకంపనలు సృష్టించాయి. ఢిల్లీ మద్యం కేసులో ఏకంగా అప్పటి ముఖ్య మంత్రి కేజ్రీవాల్ అరెస్టయ్యారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన కనీసం ఎమ్మెల్యేగా కూడా గెలవలేదు. ఇదే కేసులో తెలంగాణ మాజీ సీఎం కుమార్తె కవిత జైలుపాలయ్యారు. ఛత్తీస్‌గఢ్ లోనూ లిక్కర్ స్కామ్ కేసులో ఇవాళ మాజీ సీఎం బాఘెల్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఈడీ ఎంటర్‌అయింది. పక్కనే ఉన్న తమిళనాడులో కూడా మద్యం పాలసీకి సంబంధించి అనేక ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విచారణ జరపాలని బీజేపీ డిమాండ్‌చేస్తోంది. ఈ క్రమంలో ఏపీలోనూ మద్యం కుంభకోణం కలకలం రేపింది. వేలకోట్ల ...(మిగతా 2లో)

## తలసరి ఆదాయంలో విశాఖ జిల్లా 1st




### కలెక్టర్ల రెండో రోజు సదస్సులో సీఎం చంద్రబాబు




**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఏపీ లో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కొనసాగుతోన్న కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని 6 జిల్లాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్‌ను సీఎం సేకరించారు. ఈ క్రమంలో జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ...(మిగతా 2లో)

## టీటీడీ ట్రస్ట్‌కు భారీ విరాళాలు



**తిరుమల, (విశాఖ సమాచారమ్):** టీడీకి చెందిన ఎస్వీ అన్నదానం, ఎస్వీ ప్రాణదానం, ఎస్వీ విద్యాదానం విభాగాలకు భక్తులు భారీ విరాళాలు అందజేస్తున్నారు. గత తొమ్మిది రోజుల్లో టీటీడీ ట్రస్ట్‌లకు రూ.26.85 కోట్లు విరాళంగా అందాయి. అత్యధికంగా శ్రీవారి ఆలయ నిర్మాణ ట్రస్ట్‌కు రూ.11.67 కోట్లు, ...(మిగతా 2లో)

## జాతీయ సహకార విశ్వవిద్యాలయం అవశ్యం

### - లోకసభలో విశాఖ ఎంపీ శ్రీభరత్



**న్యూఢిల్లీ:** భారతదేశంలో సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ లోక్‌సభలో త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లుకు మద్దతు తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం సహకార రంగంలో పరిశోధన, సామర్థ్య నిర్మాణం, గ్లోబల్ ఎక్సలెన్స్‌ను పెంపొందించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8 లక్షలకుపైగా సహకార సంఘాలు పనిచేస్తున్నప్పటికీ, వాటిలో చాలా సంస్థలు నిర్వహణ సమస్యలతో పోరాడుతున్నాయని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 17,000 సహకార సంఘాలు ఉన్నప్పటికీ, వాటికి సరైన శిక్షణా విధానాలు అందించేందుకు ప్రస్తుతం అంతగా అవకాశాలు లేవని తెలిపారు. కోస్తా ప్రాంతాల్లో సహకార వ్యవస్థలో కీలకమైన మత్స్యకార సంఘాలకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతలు, మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరిచేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ...(మిగతా 2లో)



## ఐదేళ్ల విరామం తర్వాత చైనా నుంచి నేరుగా విమాన సర్వీసులు

**కోల్ కతా:** కొవిడ్, గల్వాన్ సంఘర్షణ నేపథ్యంలో భారత్, చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులు పునరుద్ధరించడానికి చర్చలు జరుపుతున్నట్లు చైనీస్ కాన్సుల్ జనరల్ జు వీ పేర్కొన్నారు. కొవిడ్, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో గతంలో భారత్, చైనా విమాన సర్వీసులు నిలిపివేశారు. అయితే ఐదేళ్ల తర్వాత నేరుగా విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చైనా కాన్సుల్ పేర్కొన్నారు. ఈ మేరకు భారత అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "కొవిడ్‌కు ముందు బీజింగ్, షాంఘై, గ్వాంగ్‌జౌ, కున్మింగ్ నుంచి భారత్‌లోని ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, ఇతర నగరాలకు వారానికి 50 ...(మిగతా 2లో)



## క్షిపణి పరీక్ష..

- 32 వేల మంది సురక్షిత ప్రాంతాలకు..

**బాలాసోర్:** ఒడిశాలోని చాందీపుర్ ప్రాంతంలోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి క్షిపణి పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని గ్రామాలలో నివసిస్తున్న సుమారు 32,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రక్షణ పరిశోధన అభివృది సంస్థ అధికారులు తెలిపారు. ఐటీఆర్ లాంచ్ ప్యాడ్ -3 నుంచి దగ్గరగా ఉన్న ఆరు గ్రామాల ప్రజలను బుధవారం సమీపంలోని మూడు ప్రభుత్వ కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు. క్షిపణి పరీక్షలు ముగిసే వరకు ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఉండాలని సూచించింది. వారి వసతి, ఇతర అవసరాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. ప్రజల అవసరాలు, బాగోగులు చూడడానికి వంద మందికిపైగా మంది ప్రభుత్వ సిబ్బందిని నియమించారు.

## అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలు అమానవీయం

### - సుప్రీంకోర్టు ఆగ్రహం



**ఢిల్లీ:** అత్యాచార నేరంపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు అమానవీయమైనవి అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. మహిళ దుస్తులను పట్టుకొని లాగటం, వక్షోజాలను తాకడం అత్యాచార నేరం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీనిపై సుప్రీంకోర్టు బుధవారం సుమోటోగా విచారణ చేపట్టింది. ఆ న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం విచారం వ్యక్తంచేసింది. ఆ జడ్జి ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. ఆ వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు ...(మిగతా 2లో)

## ప్రతి జీవిని కాపాడాల్సిన బాధ్యత మానవాళిదే

- సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ప్రొషాబ్ దేవాంగన్



8 లో

## ఉచిత గ్యాస్ సిలిండర్‌కు నెలాఖరు వరకే అవకాశం



2 లో

## ఆయుష్మాన్ భారత్ డిజిటల్ విధానంలో సమూల మార్పులు



- 76 కోట్ల ఆయుష్మాన్ అకౌంట్స్ రూపకల్పన
- 50.9 కోట్ల ఆరోగ్య రికార్డుల అనుసంధానం
- ఆరోగ్య రికార్డుల నిర్వహణ మరింత సులభం
- డేటాను సురక్షితంగా యాక్సెస్ చేసుకునే అవకాశం
- రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ దిశగా ముందడుగు

**న్యూఢిల్లీ:** భారతదేశంలో ఇకపై ఆరోగ్య రికార్డుల నిర్వహణ మరింత సులభంగా మారనుంది. ఇప్పుడున్న వ్యవస్థ అత్యంత సవాలుగా ఉన్నదనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) ఈ సమస్యలను పూర్తి స్థాయిలో తొలగించేందుకు నడుంబిగించింది.

ఏబీడీఎం చూపుతున్న చొరవ కారణంగా రోగులు/బాధితులు తమ ఆరోగ్య డేటాను సురక్షితంగా యాక్సెస్ చేసుకునేలా అవకాశం కలుగుతుంది. అలాగే రోగి అనుమతి ఉన్నప్పుడు మాత్రమే డేటా షేర్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ భారత ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంతో సమూలంగా మారుస్తోంది. ఈ నేపథ్యంలో 2025, మార్చి నాటికి 76 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు క్రియేట్ చేశారు. అలాగే 50.9 కోట్ల ఆరోగ్య రికార్డులను దీనికి అనుసంధానం చేశారు. ఇది కాగితం అనేది అవసరంలేని, రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ దిశగా పడిన ముందడుగుగా చెప్పుకోవచ్చు.

### రోగి అనుమతితోనే..

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతా అనేది 14 అంకెల యునిక్ నెంబర్. ఈ ప్రత్యేకమైన నంబర్ రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు వంటి ఆరోగ్య సంస్థల మధ్య అనుసంధానం ...(మిగతా 2లో)

# వీఎంఆర్డీఏ దుకాణాల్లో అగ్ని మాపక పరికరాలు తప్పనిసరి

**చైర్మన్ ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)** వీఎంఆర్డీఏకి చెందిన దుకాణాల్లో , వాణిజ్య సముదాయాల్లో తప్పనిసరిగా అగ్ని మాపక పరికరాలు అమర్చాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. బుధవారం సెంట్రల్ పార్క్ ఎదురుగా వీఎంఆర్డీఏకి చెందిన షాప్ 14లో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న చైర్మన్ గోపాల్, కార్యదర్శి మురళీ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు తో కలిసి సందర్శించారు. ప్రమాద తీవ్రత ను అడిగి తెలుసుకున్నారు. ఇకపై వీఎంఆర్డీఏ కి చెందిన అన్ని షాప్ ల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక ప్రదేశాల్లో ఉన్న షాపుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్నింటిలో కూడా అగ్ని మాపక పరికరాలు ఎట్టిపరిస్థితుల్లో ఉంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశాలు జారీ చేశారు.

# పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతిపై విచారణకు సీఎం ఆదేశం



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** రాజమహేంద్రవరం శివారులో పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మృతిపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. దీనిపై డీజీపీతో మాట్లాడిన సీఎం.. అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆదేశించారు. మరోవైపు పాస్టర్ మృతిపై వస్తున్న ఆరోపణలపై హోంమంత్రి అనిత స్పందించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించాలని ఆదేశించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని.. ఈ ఘటనలో పాస్టర్ మృతిచెందినట్లు రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్‌పై సోమవారం రాజమహేంద్రవరం బయలుదేరిన ప్రవీణ్‌కుమార్.. అర్ధరాత్రి సమయంలో కొంతమూరు వద్ద ప్రమాదానికి గురయ్యారన్నారు. రహదారి పైనుంచి దిగువకు ప్రమాదవశాత్తు జారిపోయారని, వాహనం అతనిపై పడిపోవడంతో బలమైన గాయాల్కై ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. మంగళవారం ఉదయం 9 గంటల వరకు ఎవరూ గమనించలేదని చెప్పారు. ప్రవీణ్‌కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాల నేతలు రాజమహేంద్రవరం జీజీహెచ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు.

**పాస్టం మృతిపై లోత్కెన విచారణ: హోం మంత్రి**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై లోత్కెన విచారణ చేయిస్తున్నామని హోం మంత్రి అనిత తెలిపారు. డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల కమిటీ విచారణ చేస్తోందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోందన్నారు. రాజమహేంద్రవరంలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం ఇంట్లో సీబీఐ సోదాలు

- బెట్టింగ్ యాప్ వ్యవహారం



**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌పై కేసుల ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించి ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరపగా.. తాజాగా బెట్టింగ్ యాప్ వ్యవహారంలో సీబీఐ దాడులు నిర్వహిస్తోంది. రాయ్‌పూర్, భిలాయిలోని ఆయన నివాసాల్లో సీబీఐ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. బఘేల్‌కు అత్యంత సన్నిహితుడ్కైన ఓ సీనియర్ పోలీసు అధికారి ఇంట్లోనూ ఈ దాడులు జరుగుతున్నాయి. తాజా సోదాలపై అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అయితే, మహదేవ్ బెట్టింగ్ యాప్ వ్యవహారానికి సంబంధించిన కేసులో ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రూ.6000 కోట్ల విలువైన ఈ మహదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం వ్యవహారంలో ఇప్పటికే బఘేల్‌పై రాష్ట్ర ఆర్థికనేరాల విభాగం కేసు నమోదు చేసింది. 2023లో జరిగిన ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహదేవ్ ఈ స్కామ్ వెలుగులోకి వచ్చింది. బెట్టింగ్ యాప్‌ను రూపొందించేందుకు అప్పట్లో సీఎంగా ఉన్న భూపేశ్ తనను ప్రోత్సహించారని, ఆయనకు రూ.508 కోట్లు చెల్లించానంటూ యాప్ యజమాని శుభమ్ సోనీ సంచలన ఆరోపణలు చేశాడు. ఈ ఆరోపణలను బఘేల్ ఖండిరచారు. అనంతరం దీనిపై దర్యాప్తు చేపట్టిన ఈడీ.. ఈ కుంభకోణంలో పలువురు కీలక రాజకీయ నేతలు, అధికారుల పాత్ర ఉన్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజాగా బఘేల్ నివాసంలో సీబీఐ దాడులు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సోదాలపై మాజీ సీఎం స్పందించారు. కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం కోసం తాను దిల్లీ వెళ్లబోతున్న సమయంలో సీబీఐ తమ నివాసానికి వచ్చినట్లు తెలిపారు. భాజపా కుట్రలో భాగంగానే తనపై ఈ దాడులు చేస్తున్నట్లు దుయ్యబట్టారు. ఇటీవల మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి బఘేల్, ఆయన కుమారుడు చ్కైతన్య నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కైరెక్టరేట్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సోదాల సందర్భంగా రూ.30 లక్షల నగదు, పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడిరచాయి. ఆ తనిఖీల అనంతరం తిరిగివెళుతున్న ఈడీ అధికారుల వాహనాలపై నిరసనకారులు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

# భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు యత్నాలు



**ఇంటర్నెట్‌డెస్క్:** రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న భారత్-కెనడా సంబంధాలకు మరమ్మతులు చేసేందుకు ఇరుదేశాలు యత్నిస్తున్నాయి. గతేడాది ఉపసంహరించుకొన్న దౌత్యవేత్తలను తిరిగి పంపేందుకు యత్నాలు మొదలుపెట్టినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనం వెలువరించింది. దీనిలోభాగంగానే ఇటీవల భారత్ నిర్వహించిన ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌కు కెనడా నిఘా విభాగాధిపతి డేనియల్ రోజర్స్ హాజరయ్యారని తెలుస్తోంది. ఈ సదస్సును జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆధ్వర్యంలో న్యూదిల్లీలో నిర్వహించారు. ఈక్రమంలో కెనడాలోని అల్బెర్టాలో జరగనున్న జీ-7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ, కెనడా నూతన ప్రధానితో భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ గ్రూపు సదస్సుకు భారత్ అబ్జర్వర్ హోదాలో హాజరుకానుంది. ఇక కెనడాలో మార్క్ కార్నీ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌తో సంబంధాల పునరుద్ధరణపై దృష్టిపెట్టారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ వ్యూహం ఎంచుకొంది. మార్చి 4వ తేదీన కెనడా ప్రధానిగా గెలవడానికి ముందు కార్నీ మాట్లాడుతూ "ఏకరూప ఆలోచనా విధానం కలిగిన దేశాలతో కెనడా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో భారత్‌తో సంబంధాన్ని పునరుద్ధరించేందుకు చాలా అవకాశాలున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనక న్యూదిల్లీ హస్తం ఉందని 2023 సెప్టెంబర్‌లో కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మొదలయ్యాయి. కాగా, భారత్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ఇక తాజాగా కెనడా ఎన్నికల్లో న్యూదిల్లీ జోక్యం చేసుకోనుందని ఆ దేశ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డ్కైరెక్టర్ వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. పరోక్షంగా కొందరు ఏజెంట్ల ద్వారా భారత్ ఆర్థికసాయం పంపిస్తోందంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# ఉచిత గ్యాస్ సిలిండర్‌కు నెలాఖరు వరకే అవకాశం

**అమరావతి, (విశాఖ సమాచారమ్) :** తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ బుక్‌చేసుకునేందుకు మార్చి 31 వరకే అవకాశం ఉందని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇప్పటికీపొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని వివరించారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ప్రతి ఏడాది ఏప్రిల్ - జూల్కై ఆగస్టు %-% నవంబర్, డిసెంబర్ %-% మార్చి మధ్య సిలెండర్ బుక్ చేసుకోవచ్చు. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని ఆయన వివరించారు.

# టీటీడీ ట్రస్ట్‌కు భారీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.6.14 కోట్లు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు రూ.4.88 కోట్లు అందాయి. తాజాగా రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యాసంస్థల చ్కైర్మన్ తిరుమలరావు దంపతులు టీటీడీ విద్యాదాన ట్రస్ట్‌కు రూ.1.01 కోట్లు విరాళం ఇచ్చారు.

# వైసీపీ మెడకు మద్యం ఉచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కుంభకోణంలో సూత్రధారులు ఎవరు, పాత్రధారులు ఎవరనే అంశంపై చర్చ నడుస్తోంది. ఏద్కైనా కీలక పరిణామం జరిగితే తప్ప.. ఈ వ్యవహారంపై చర్యలు చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగానే ఉన్నాయి. అయితే సీబీఐకి అప్పజెపుతారా? సీఐడీకి కేసులు ఇస్తారా? ఈ కేసులో ఈడీ కూడా ఎంటర్ అవుతుందా? అనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ మాజీ మంత్రులు ఇప్పుడు ఈ మద్యం వ్యవహారంలో ఏం జరుగుందనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఈ కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దలే ఉన్నారని... వారికి ఉచ్చు బిగుసుకుంటోందని సోషల్‌మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# జాతీయ సహకార విశ్వవిద్యాలయం అవశ్యం

(మొదటి పేజీ తరువాయి)

"మత్స్యకార సహకార సంఘాలను మరింత శక్తివంతం చేయడం ద్వారా మా సముద్రతీర గ్రామాల్లో జీవనోపాధి మెరుగుపడటమే కాకుండా, సహకార ఉద్యమ ఆత్మను కొనసాగించగలుగుతాం," అని ఆయన అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సహకార విద్యా సంస్థలు ఏర్పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఒక ఆదర్శ సహకార సంఘం ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఎంపీ ప్రస్తావించారు. బలహీనంగా ఉన్న సహకార సంఘాలను పునరుద్ధరించేందుకు మోడల్ కోఆపరేటివ్ వ్యవస్థలు రూపొందించాలని అన్నారు. అమూల్, ఇఫ్కో, నందిని వంటి విజయవంతమైన సహకార సంస్థలను మాదిరిగా తీసుకుని, దేశవ్యాప్తంగా మరిన్ని సహకార విజయగాథలు సృష్టించేందుకు ఈ విశ్వవిద్యాలయం కీలక భూమిక పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కొడాలి నానికి అస్వస్థత..

## ఆస్పత్రికి తరలింపు



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని బుధవారం ఉదయం గుండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. కొడాలి నాని గుండె పోటుకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఒక్కొక్కరుగా ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారు. ఇక గుడివాడ నియోజవర్గ పరిధిలో నాని అభిమానులు, అనుచరులు ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో వైసీపీ అధికారంలో కోల్పోవడంతో కొన్నాళ్లుగా కొడాలి నాని యాక్టివ్‌గా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుడే ఆయన.. అడపాదడపా హాజరవుతున్నారు. ఇక సోషల్ మీడియాలో ఆయన అనారోగ్య కారణలతో రాజకీయాలకు దూరంగా ఉంటున్నారంటూ వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ నేపథ్యంలోనే ఆయనకు హార్ట్‌ఎటాక్ రావడం అటు పార్టీ శ్రేణుల్లో.. ఇటు కుటుంబ సభ్యుల్లోనూ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం ఐసీయూలో వైద్యులు నానికి చికిత్స అందజేస్తున్నారు.

# ఏసీబీకు చిక్కిన మత్స్యశాఖాధికారి



**పార్వతీపురం/సాలూరు (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య బుధవారం నాడు అరవై వెల రూపాయలు లంచం తీసుకుని ఉండగా ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ కు చెందిన కోట దుర్గా మత్స్య శాఖ సప్లై కాంట్రాక్టర్ 60 లక్షల రూపాయలు బిల్లు మంజూరుకు వారి దగ్గర 60 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. సప్లై చేసిన వారు లంచం ఇవ్వడానికి ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ టీవీఎస్ఎస్ రమణమూర్తి చూసిన మేరకు వారు ఇచ్చిన 60 వేల రూపాయలు వారు చెప్పిన ప్రకారం అందజేయగా తిరుపతయ్య తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా ఏసీబీ వారు పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి విశాఖపట్నం కోర్టు కు తరలిస్తున్నట్లు డీఎస్పీ రామమూర్తి తెలిపారు. ఈ రైడ్ లో సీఐ మహేష్ సిఐ భాస్కరరావు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# తలసరి ఆదాయంలో విశాఖ జిల్లా ఫస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసే వారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిరదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు సూచించారు.

# ఐదేళ్ల విరామం తర్వాత చైనా నుంచి నేరుగా విమాన సర్వీసులు

(మొదటి పేజీ తరువాయి)

విమాన సర్వీసులుండేవి. ఆ సేవలను తిరిగి పునరుద్ధరించడానికి కృషి చేస్తున్నాం" అని ఆయన తెలిపారు. విమానాల పునరుద్ధరణ తర్వాత వీసా నిబంధనల్లో కూడా సడలింపులు చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలకు మరో వారంలో 75ఏళ్లు పూర్తవుతుండడంతో..ఈ సందర్భంగా ఏప్రిల్ 1న ఇరుదేశాలు సంయుక్తంగా కొన్ని వేడుకలను జరుపుకోనున్నట్లు జు వీ వెల్లడించారు. భారత్‌తో కలిసి ఈ వేడుకలను జరుపుకోవడానికి, దౌత్య సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవడానికి తాము ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని అన్నారు. జనవరిలో భారత్ విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ చైనాను సందర్శించిన తర్వాత భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మొదట ఈ ప్రకటన విడుదల చేసింది. ఇరుదేశాల మధ్య విమాన సేవలను తిరిగి ప్రారంభించడానికి సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చినట్లు తెలిపింది. కొవిడ్ 19 మొదలైనప్పటి నుంచి ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల లద్దాఖ్ సరిహద్దులో బలగాల ఉపసంహరణ, గస్తీ పునఃప్రారంభం విషయంలో రెండు దేశాలు ఒప్పందం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో నేరుగా విమాన సర్వీసుల అంశం చర్చకు వచ్చినట్లు పేర్కొంది.

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ విధానంలో సమూల మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుంది. ఫలితంగా రోగులు ఆస్పత్రులకు వెళ్లినప్పుడల్లా తమ వైద్య రికార్డులను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బాధితుడు లేదా రోగికి సంబంధించిన పూర్తి వైద్య చరిత్రను హెల్త్‌కేర్ ప్రొవైడర్లు ఇకపై సులభంగా యాక్సెస్ చేసుకోగలుగుతారు. సంప్రదాయ వైద్య డేటా బేస్‌లతో పోలిస్తే.. ఏబీడీఎంలో ఆరోగ్య రికార్డులన్నీ నిల్వ కావు. దీనికి బదులుగా రోగి డేటా ఆయా వ్యక్తుల దగ్గర లేదా ఆరోగ్య సంస్థల వద్ద భద్రంగా ఉంటుంది. ఈ డేటాను రోగి అనుమతితో మాత్రమే ఇతరులకు షేర్ చేసేందుకు అవకాశం ఉంటుంది.

**తక్షణం యాక్సెస్ చేసుకునే అవకాశం**

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సాయంతో రోగులు తమ ల్యాబ్ రిపోర్టులు, ప్రిస్క్రిప్షన్లు మొదల్కెనవి ఏబీడీఎం అధీకృత పర్సనల్ హెల్త్ రికార్డ్ (పీహెచ్ఆర్) యాప్‌ల ద్వారా వెంటనే యాక్సెస్ చేసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ విధానం ద్వారా అత్యధికంగా ప్రయోజనం పొందుతారు. రోగులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆరోగ్య సమాచారాన్ని తక్షణమే ఆస్పత్రులు లేదా ఫార్మసీలతో పంచుకోగలుగుతారు. ఫలితంగా ఆస్పత్రులలో బాధితులు వేచి ఉండే సమయం తగ్గుతుంది. అలాగే ఫార్మసీలలో మందులు కొనుగోలు వేగవంతం అవుతుంది.

**గణనీయంగా తగ్గనున్న వైద్య ఖర్చులు**

ఈ విధానం వలన పేపర్ వర్క్ గణనీయంగా తగ్గుతుంది. డాక్టర్ అపాయింట్‌మెంట్ కూడా సులభంగా లభించేందుకు అవకాశం కలుగుతుంది. బాధితుల మెడికల్ హిస్టరీ కొన్ని నిముషాలలోనే వైద్యులకు అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల బాధితులకు పునరావృత పరీక్షల అవసరం మరింతగా తగ్గుతుంది. తప్పిదాలకు అవకాశం ఉండదు. ఖర్చులు కూడా అదుపులో ఉంటాయి. ఈ విధానం సాయంతో వైద్యులు కచ్చితమైన డయాగ్నోసిస్ చేయగలుగుతారు. అలాగే సమర్థవంతమైన చికిత్సను కూడా అందించగలుగుతారు. ఏబీడీఎం నమోదు ప్రక్రియ ఐదు నిమిషాలలో పూర్తవుతుంది. బాధితులు ఇందుకోసం ఏబీడీఎం పోర్టల్‌లో ఏబీహెచ్‌ఏ నంబర్ కోసం సైన్ అప్ చేయాల్సి ఉంటుంది. తరువాత నిర్ధారిత పీహెచ్ఆర్ యాప్ ద్వారా వైద్య రికార్డులను లింక్ చేయాలి. తద్వారా వారు ఆరోగ్య సేవలను సులభంగా యాక్సెస్ చేసుకోగలుగుతారు.

# అనకాపల్లి నూకాలమ్మ జాతరకు ఏర్పాట్లు సిద్ధం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్) :** అనకాపల్లిలో నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో, నెలరోజుల పాటు జాతర ఘనంగా నిర్వహించనున్నారు. ఈ జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ ఛైర్మన్ పీలా నాగ శ్రీను, ధర్మకర్తలు వెల్లడించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో పాల్గొని రాష్ట్ర పండుగగా ప్రకటించి తొలిసారిగా తమకు అవకాశం ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 28నుంచి వచ్చే నెల 27వరకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతర ఘనంగా నిర్వహించడానికి ఘన ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలు అమానవీయం

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే..**

2021 నవంబరులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో అమ్మాయిని అసభ్యంగా తాకుతూ కల్వర్టు కిందకు తీసుకువెళ్లేం దుకు ప్రయత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ కేసుపై మార్చి 17న విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా మహిళ వక్షోజాలను తాకడం, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన అత్యాచారం కిందకు రాదంటూ నిందితులకు అనుకూలంగా తీర్పు వెలువరించారు. ఇదికాస్తా వివాదాస్పదంగా మారింది. న్యాయమూర్తి వ్యాఖ్యలు న్యాయస్థానాలపై గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ ఆందోళన వ్యక్తమయ్యింది. అటు కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి కూడా దీనిపై స్పందిస్తూ.. ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని ఆమె అన్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరిపింది.

# బైక్‌ను ఢీకొట్టిన లారీ.. దంపతుల మృతి

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**పాడేరు, (విశాఖ సమాచారమ్) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. కొట్నాపల్లి చర్చిలో ప్రార్థనకు వెళ్లి వస్తుండగా, హుకుంపేట మండలం కొట్నాపల్లి వద్ద లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డంబ్రిగూడ మండలం పాములుపుట్ట గ్రామానికి చెందిన గెమ్మెలి నూకరాజు, దుసూద ఇద్దరు దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మనవడికి గాయాలైయ్యాయి. ప్రమాదానికి కారణమైన లారీని, నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరకు నించి చింతపల్లి వెళుతున్న లారీగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు హుకుంపేట సీఐ సన్యాసినాయుడు తెలిపారు.

విశాఖ సమాచారమ్

గురువారం 27-3-2025

## ఇంజనీరింగ్‌లో అనూహ్య మార్పులు

ఇంజనీరింగ్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత రెండు దశాబ్దాల్లో, కంప్యూటర్ సైన్స్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ వంటి బ్రాంచ్‌లకు భారీ డిమాండ్ ఉండేది. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, కెమికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ శాఖల డిమాండ్ తగ్గిపోతోంది. ఈ మార్పు భారతదేశ పరిశ్రమలు, విద్యా వ్యవస్థ, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ ఆవిష్కరణలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. కోర్ ఇంజనీరింగ్ శాఖల మేధావులు లేకపోతే, దేశంలోని తయారీ రంగం, నిర్మాణ రంగం, రిసెర్చ్, డెవలప్‌మెంట్, విద్యుత్ ఉత్పత్తి, మెటలర్జీ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరత ఏర్పడడం వలన వెనుకబడే అవకాశం ఉంది.

ఇందుకు ప్రధానంగా సాఫ్ట్‌వేర్ రంగంలో పెరుగుతున్న అవకాశాలు చెప్పుకోవచ్చు. ప్రస్తుతం మల్టీనేషనల్ కంపెనీలు అధిక సంఖ్యలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను నియమించుకుంటున్నాయి. ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి నూతన టెక్నాలజీలకు డిమాండ్ పెరుగుతుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు ఈ కోర్సులపైనే దృష్టి పెట్టారు. కోర్ ఇంజనీరింగ్ రంగాలలో ఉద్యోగాలు పొందాలంటే ప్రాక్టికల్ నాలెడ్జ్, ప్రాజెక్ట్ అనుభవం అవసరం. అయితే, వీటి వేతనాలు తక్కువగా ఉండటంతో విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగానికి మళ్లుతున్నారు. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ రంగాల్లో ఉద్యోగాల్లో ఎక్కువ శారీరక శ్రమ, ప్రాక్టికల్ అనుభవం అవసరం. అంతేకాక, వీటిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ తక్కువగా ఉండటంతో విద్యార్థులు ఈ శాఖలను ఎంపిక చేసుకోవడం తగ్గిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ( పబ్లిక్ సర్వీస్ అండర్ టేకింగ్ ) ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, ప్రైవేటీకరణ పెరగడం వల్ల కోర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సరైన అవకాశాలు లభించడం లేదు.

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి మందగిస్తోంది. దేశంలో ఇప్పటికే తయారీ రంగం తగ్గిపోతోంది. దీని ప్రభావంగా, అధునాతన పరిశ్రమలు విదేశాల నుండి అధిక ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఇంజనీరింగ్ అనేది ఆవిష్కరణలకు పునాది. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలు లేకపోతే, కొత్త పరికరాలు, నిర్మాణ పద్ధతులు అభివృద్ధి కాబోవు. దీని వల్ల దేశీయ ఆవిష్కరణలు తగ్గిపోయి, ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని విద్యార్థులు ఒకే రంగాన్ని ఎంచుకుంటే, భవిష్యత్‌లో ఉద్యోగ అసమతుల్యత పెరిగే అవకాశం ఉంది.

కోర్ ఇంజనీరింగ్‌కు ప్రాముఖ్యత ఇవ్వడం. విద్యార్థులు కోర్ ఇంజనీరింగ్ శాఖల విలువను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి. పరిశ్రమలు-కళాశాలలు కలిసి ఇంటర్న్‌షిప్, పరిశోధన అవకాశాలు కల్పించాలి. ప్రాముఖ్యత ఉన్న టెక్నాలజీలతో కోర్ ఇంజనీరింగ్‌ను కలిపే ప్రయత్నం చెయ్యాలి. ఏఐ, డేటా సైన్స్, ఆటోమేషన్ వంటి కోర్ రంగాల ద్వారా కొత్త అవకాశాలు సృష్టించవచ్చు. మెకానికల్-రోబోటిక్స్, సివిల్-స్మార్ట్ సిటీస్, ఎలక్ట్రికల్-రెన్యువబుల్ ఎనర్జీ, కెమికల్-బయో టెక్నాలజీ వంటి కొత్త కోర్సులు రూపొందించాలి. భారతదేశంలో తయారీ రంగాన్ని అభివృద్ధి చేసి, స్థానిక ఇంజనీరింగ్ ఉపాధికి మార్గం సుగమం చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలు (పబ్లిక్ సర్వీస్ అండర్ టేకింగ్) కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహించి, కోర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవకాశాలు కల్పించాలి.

కేవలం కంప్యూటర్ సైన్స్, ఏఐ, ఎంఎల్, వీఎల్‌ఎస్ఐ లాంటి రంగాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ కోర్ ఇంజనీరింగ్‌ను విస్మరిస్తే, దీని ప్రభావం పరిశ్రమల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ వరకు అనేక కోణాల్లో కనిపిస్తుంది. దేశ అభివృద్ధికి మూల స్తంభాలలో ముఖ్యమైన మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, కెమికల్ ఇంజనీరింగ్ లాంటి కోర్ శాఖలను కాపాడాల్సిన అవసరం ఉంది. లేకుంటే భవిష్యత్ తరాలు ఆధునిక సాంకేతికతలో ముందుండినా, మౌలిక రంగాల్లో వెనుక బడిపోయే ప్రమాదం తప్పదు.

**పంచాంగం**

**గురువారం 27-3-2025**
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. త్రయోదశి రా. 11.04 |
| నక్షత్రం | : శతభిషం రా. 12.34 |
| వర్జ్యం | : ప. 9.07 ల 10.35 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
vspnews4@gmail.com
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# మానవ జీవితాన్ని ప్రభావితం చేసిన కళారూపం నాటకం!

మానవ జీవితాన్ని మధ్య యుగ కాలం నుంచి ఆధునిక కాలం దాకా అత్యంత ప్రభావితం చేసిన కళారూపం నాటకం! నాటకం నట ప్రధానమైన కళా విన్యాసం. వివిధ రకాల పాత్రలను మనుషుల లోని భావోద్వేగాలను ఒక కృత్రిమ వాతావరణంలో పునఃసృష్టి చేయడం నాటకం ప్రధాన ఉద్దేశం! మన చుట్టూ ఉన్న సమాజం లోని విభిన్న ప్రవృత్తులు, వ్యక్తిత్వాలు, మనస్తత్వాలు కలిగిన వ్యక్తుల ప్రతీకలుగా నాటకంలో పాత్రలు మన ముందు ప్రత్యక్షమై, ఆ పాత్రల మధ్య జరిగే సంఘర్షణలు, కథా గమనాన్ని అనుసరించి ప్రేక్షకులకు, ప్రజలకు ఒకానొక నీతిని, ఒక సందేశాన్ని, ఒక ఆదర్శాన్ని, ఒక ఆలోచనని కలిగిస్తాయి.

మానవ జీవితాన్ని జంతు జీవనం నుంచి, ఆదిమ జాతుల జీవశ్శైలుల నుంచి వేరు చేసిన అంశాలు జ్ఞానం, సృజనాత్మకత. వీటిలో జీవితాన్ని జీవించడాన్ని, కళాత్మకంగా, రసాత్మకంగా, సౌందర్యాత్మకంగా మలచింది మాత్రం సృజనాత్మకతే అని చెప్పవచ్చు. అలాంటి సృజనాత్మక అన్వేషణలో, ఆవిష్కరణలో మానవ జీవితాన్ని మధ్య యుగ కాలం నుంచి ఆధునిక కాలం దాకా అత్యంత ప్రభావితం చేసిన కళారూపం నాటకం! నాటకం 14 వ శతాబ్ద కాలం నుంచి యూరప్‌లో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొని షేక్స్పియర్, ఇబ్సెన్ వంటి రచయితల తోడ్పాటుతో ఎంతగానో ముందుకు వెళ్ళింది. అలాగే భారతదేశంలో శూద్రకుడు, భాసుడు, కాళిదాసు వంటి మహా కవులు రాసిన రచనల ద్వారా నాటకం శతాబ్దాల క్రితం పరిఢవిల్లడమే కాకుండా 'నాటకాంతః సాహిత్యం' అనే స్థాయికి వెళ్లి పోయింది. అంటే సాహిత్యం శిఖర రూపం నాటకంగా భారతీయ సాహితీ వేత్తలలో నిర్ధారణ అయింది.




**నాటకానికి పట్టాభిషేకం**

నాటక రంగం నుంచి తర్వాత సినిమా, టీవీ, ఓటీటీ, సోషల్ మీడియా వంటి నూతన సాంకేతిక అంశాల ఆగమనంతో, నాటక రంగ ప్రాధాన్యత కొంత తగ్గినప్పటికీ ఇప్పటికీ, ఎప్పటికీ నాటకం మానవుడి సృజనాత్మకత నుంచి పుట్టిన ఒక అత్యంత అద్భుతమైన సాంస్కృతిక విశేషంగా విరాజిల్లుతోంది. అందుకే ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్‌స్టిట్యూట్ లాంటి సంస్థలు మార్చి 27ను ప్రపంచ రంగస్థల దినోత్సవంగా నాటకానికి పట్టాభిషేకం చేసే లాగా ఉత్సవాలు జరపాలని ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు. నాటక దినోత్సవ సందేశంగా థియేటర్ అండ్ కల్చర్ ఆఫ్ పీస్ అనే నినాదాన్ని చెప్పారు. ఈ నినాదం ఒక కళా రూపం మానవాళికి చేసే సామూహిక ప్రయోజనానికి ప్రతీక అని చెప్పొచ్చు.

**సైకో థెరపీగా నాటకం**

మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం రోల్ ప్లే, యాక్టింగ్, డ్రామా వంటివి మనుషులలో పేర్కొంటున్న ఎన్నో మానసిక దౌర్బల్యాలకి, అశాంతులకు ప్రక్షాళనగా చెబుతున్నారు. ఒక మనిషి తనలోని ఆగ్రహాన్ని, ఆవేశాన్ని, కక్షలు, కార్పణ్యాలని, నెగిటివ్ థాట్స్‌ని వివిధ రకాల పాత్రలను పోషించడం ద్వారా సంతృప్తి పరుచుకొని తనలోని ప్రతికూల స్వభావాలని తుడిచిపెట్టుకుంటారు. అలాగే నాటకాన్ని వీక్షించే ప్రేక్షకులు సైతం వివిధ పాత్రల ద్వారా తమని తాము ఐడెంటిఫై చేసుకుంటూ, తాదాత్మ్యం చెందుతూ, మమేకమవుతూ ఆయా పాత్రలు పొందిన పరాభవాలను, విజయాలను, అనుభవాలని తమకు అన్వయించుకుంటూ వారు కూడా మానసికంగా ప్రక్షాళన చెందుతారనేది కూడా నిరూపణ అయింది. ఈ విధంగా నాటకం ఒక సైకో థెరపీగా ఒక కళాత్మక మానసిక చికిత్సా విధానంగా ప్రస్తుతం కనిపిస్తోంది. అలాగే యుద్ధ బీభత్సాన్ని, మానవాళి సమూహిక హననాన్ని వీడేలా గొప్ప సందేశం నాటకం ఇస్తుంది.

**భావోద్వేగాల పునరావిష్కరణ**

ఆ లెక్కన శాంతి సంస్కృతి స్థాపనలో నాటకం అనన్య సామాన్యమైన పాత్రని పోషిస్తుంది అనడంలో సందేహం లేదు. అందుకే మన అంతరంగంలోని మానవులని, మనలోని భావోద్వేగాలను పునర్ ఆవిష్కరించడానికి నాటకం అవసరం. వేయడానికి అయినా, చూడటానికి అయినా నాటకం మనలోని భావోద్వేగాలకు,మన కళ్ళెదుట నిలిచే ప్రత్యక్ష ప్రతిబింబం! అందుకే ప్రపంచ శాంతి కోసం, మానవాళి ప్రశాంతత కోసం అయినా నాటకం వర్ధిల్లాలి..నాటకం కొనసాగాలి.. నాటక సంస్కృతి విస్తరించాలి!

**(ప్రపంచ నాటక రంగ దినోత్సవం సందర్భంగా)**

**డా. మామిడి హరికృష్ణ**

# ప్రాచీన గ్రంథాలు మేధో మథనం చేయాలి



## - భారతీయ ఆవిష్కరణలు ప్రపంచానికి తెలపాలి
## - అందుకు పుష్కలంగా నిధులు కేటాయించాలి

**భా**రతదేశానికి చెందిన రుషులు, భారతీయ అధ్యాత్మికతకు మూలమైన వేదాలు వేల ఏళ్ల క్రితమే నేటి ఆధునిక సమాజం అనుభవిస్తున్న పరికరాలు,విద్యవైద్యం దగ్గర్నుంచి విమానాల వంటి యంత్రాలు, ఖగోళ శాస్త్రం, గణితశాస్త్ర ఆవిష్కరణలకు ఆధారాలు ఉన్నాయని మేధావులు చెబుతున్నారు. మనకు ఇప్పటికీ లభ్యమవుతున్న సంస్కృత గ్రంథాలే సాక్ష్యం. కేవలం మాటల వరకే పరిమితం అయితే సరిపోదు.వాటిని రుజువులు తో సహా నిరూపించడానికి పరిశోధనలు పెంచాలి. దానికి నిధులు కేంద్రం పుష్కలంగా ఇవ్వాలి.అవన్నీ సంస్కృత గ్రంథాలలో శ్లోకాల రూపంలో పొందు పరిచారని, పండితులు ఆర్థాలతో సహా వివరిస్తున్నారు. ఆర్యభట్టు , బ్రహ్మ గుప్తుడు నుంచి భాస్కరాచార్య వరకూ గణిత,ఖగోళ శాస్త్ర వేత్త లు భూమి, ఇతర గ్రహాల గమనం గూర్చి,సున్నా నుంచి అంకెలు వరకూ, బీజగణితం, అంకగణితం, జామెట్రీ, గురుత్వాకర్షణ వంటి విజ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేసారు.కాని ఈ జ్ఞానం సంస్కృత భాషలో ఉండడం వల్ల అది సామాన్యుడికి అర్థం కాని భాషగా శతాబ్దాలుగా వెలుగులోకి రాలేదు. మధ్యయుగంలో తురుష్కులు భారతదేశం పై దాడి చేయడం వల్ల,అరబ్బులు భారత దేశంతో వర్తక వ్యాపారాల వల్ల ఇక్కడికి వచ్చారు. భారతీయ పురాతన సంస్కృత గ్రంథాలను తమ దేశానికి తీసుకు వెళ్ళి అనువాదం చేసారు. గణితశాస్త్ర గ్రంథాలను ముఖ్యంగా అనువాదం చేసారు. 18,19 శతాబ్దాలలో ఐరోపా, అమెరికా శాస్త్రవేత్తలు కనుగొన్నారని కొత్తగా మనకు చెబుతున్నారు. క్రీస్తు పూర్వం 600 ఏళ్ల క్రితం సుశ్రుతుడు శస్త్ర చికిత్స సంబంధించి సుశ్రుత సంహిత గ్రంథం రాస్తే దాన్ని అరబ్బులు 8 వ శతాబ్దంలో అనువదించారు." కితాబ్ షాషున్ అల్ హిందీ,కితాబ్ ఐ సుశ్రుత" వంటి పేర్లతో అనువాదం చేసారు. టిబెటన్ భాషలో కూడా అనువాదం చేసారు. ఆయన గ్రంథం "అమృత అష్టాంగ హృదయ గృహ్యోపదేశ తంత్ర" మనదేశంలో లభించడం లేదు. భాస్కరాచార్యుడ్ర పైథాగరస్ సిద్ధాంతాన్ని ముందే చెప్పారు. అందుకు ఈ క్రింది సంస్కృత శ్లోకమే ఉదాహరణ.



వంశాగ్ర మూలాంతర భూమి వర్గో
వంశోధృతస్తేన పృథుగ్యుతోనా
వంశౌతదర్ధే భవత: క్రమేణా వశస్య ఖండే శ్రుతి కోటీ రూపే:

ఈ శ్లోకానికి అర్థం.. కొంత ఎత్తున విరిగి పడి పోకుండా నేల వ్రాలిన వెదురుగడ భూమితో చేరి లంబ కోణం త్రిభుజం రూపానికి అనుకృతి అయినది. విరగక ముందున్న వెదురు పొడవు కర్ణ లంబాల యోగం, విరిగిన చోట ఎత్తు లంబం.వ్రాలిన భాగం కర్ణం.భూమివర్గాన్ని వంశం(వెదురు గడ ప్రమాణం)తో భావించి ఈ లబ్దాన్ని వేరుగా వంశానికి కలిపితీసి వేసి వచ్చిన ఫలితాన్ని,సగం చేస్తేకర్ణం,లంబ రూపంలో వున్న వంశ(వెదురు)ఖండాల కొలతలు తెలుస్తాయి.కర్ణం ఏబీ లంబం ఏసీ కలసి32. భూమిం 16. ఈ సూత్రానుసారం, లంబం ఆర్ఏసీఆర్ 12(32-16 squire by 3=12 మూరలు,కర్ణం ADR12) 32o16 squire32) సమాధానం=20 మూరలు ఇదెంత సులభం గ్రాహ్యమో మరొక్కసారి అవగాహన చేసుకుని పరిశీలిస్తే అర్థమవుతుంది. గ్రీకు గణితశాస్త్రవేత్త పైతాగరస్ " ఒక లంబ కోణ త్రిభుజంలో కర్ణం వర్గం,మిగతా రెండు భుజాల వర్గాలు మొత్తానికి సమానమని" చెప్పినదానికి భాస్కరాచార్య సూత్రంతో ఏకీభవిస్తున్నది.

గురుత్వాకర్షణ శక్తికి మార్గదర్శకుడు భాస్కరాచార్య. గురుత్వాకర్షణ భావనలను మొదటి కనుగొన్నది న్యూటన్ అని ప్రపంచం నమ్ముతుంది. న్యూటన్ కంటే 1200 సంవత్సరాలు క్రితమే భాస్కరాచార్య గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని రూపొందించారని అనేక సాక్షాలున్నాయి.మన దౌర్భాగ్యం, అలసత్వం వల్ల గురుత్వాకర్షణ న్యూటన్ కనుగొన్నామని పాశ్చాత్యులు చెబితే అదే నిజమని నమ్ముతున్నాం. భాస్కరాచార్య గురుత్వాకర్షణ గురించి ఇలా చెప్పాడు."వస్తువులు భూమి ఆకర్షణ వలనే భూమిపై పడుతున్నాయి.కావున భూమి, గ్రహాలు, చంద్రుడు, నక్షత్రాలు చివరికి సూర్యుడు కూడా ఈ ఆకర్షణ వల్ల వాటి కక్ష్యలలో పడిపోకుండా ఉన్నాయి.వాటికి కూడా ఆకర్షణలు ఉన్నాయి" ఇంత స్పష్టంగా ఆయన చెప్పినా మనం భాస్కరాచార్య గొప్పతనం గుర్తించలేకపోయాం.

12వ శతాబ్దానికి చెందిన భాస్కరాచార్య గణిత విజ్ఞానం 19వ శతాబ్దం తరువాత ఐరోపా పండితులు ఆంగ్లంలోకి అనువదించారు.ఆరవ శతాబ్దానికి చెందిన గణిత శాస్త్ర వేత్త బ్రహ్మ గుప్తుడు "తన బ్రహ్మ స్ఫుట సిద్ధాంతం'అనే గ్రంథంలో చంద్రుడు భూమికి దగ్గరగా ఉన్నాడని, సూర్యుని కాంతి,నీడలను,చంద్రుని వృద్ధి, క్షిపణులను వివరించాడు.అలాగే సంవతత్సరాన్ని లెక్కించారు. భిన్నాల జోడింపు, తీసివేత, గుణకారం, విభజన వివరించారు.త్రిభుజ జ్యామితిలో సంక్లిష్టమైన గణనలో తక్కువ తేడాతో 'పై' విలువను పరిష్కరించారు.సున్నాను సున్నా తో భావిస్తే సున్నానే వస్తుందని నిరూపించాడు. ఆయన సున్నాను అరబిక్ భాషలో సిఫర్ అని తర్జుమా చేసారు.భారతదేశం నుంచి గ్రీకులు, అరబ్బులు గణిత విజ్ఞానం స్వీకరించడమే కాక ప్రశంసలు కూడా తమ గ్రంథాలలో తెలిపారు.

ఆర్యభట్టు తాను పుట్టి 5126 సంవత్సరాలయిందని ఆయన రాసిన ఆర్యభటీయం గ్రంథంలో శ్లోక రూపంలో చెప్పారు.60ని 6 తో గుణిస్తే 360 వస్తుందని,కలియుగం ప్రవేశించిన నాటికి తనకు 23 సంవత్సరాలుగా చెప్పాడు.తన గణిత జ్ఞానం తో హిమాలయాలను లెక్కించారు. హిమాలయాలలో మేరు పర్వతం యోజనం ఎత్తు ఉందని ఆనాడే చెప్పాడు."పై" విలువను ఖచ్చితంగా 3.1416 గా ప్రకటించారు.గ్రహణాలు,భూభ్రమణం సూత్రీకరించారు.సూర్యకాంతి వల్లే గ్రహణాలు పరివర్తన చెందుతున్నాయి గాని,అవి స్వయంప్రకాశకాలు కాదన్నారు.భూమే తిరుగుతూ ఉదయాస్తమయాలను కలుగజేస్తుందన్నారు. భూమికి ఆకర్షణ శక్తి ఉందని సూచన ప్రాయంగా చెప్పారు. ఆయన రాసిన గ్రంథాలన్ని గ్రీకు పాలకుడు అలెగ్జాండర్ భారత్ దండయాత్రలకు వచ్చినప్పుడు ఆర్య భట్టు గ్రంథాలన్నీ తీసుకు వెళ్లారని,భారతీయ గణిత,ఖగోళ రహస్యాలను అందుకే గ్రీకులు ముందుగా గ్రహించారంటారు.

అలాగే చరకుడు వైద్య ప్రక్రియలో సిద్ధహస్తుడు. ఆయన రాసిన చరక సంహిత అనే ఆయుర్వేద గ్రంథం లో అనేక వైద్య సూచనలు వివరించారు.

సంస్కృతంలో ప్రాచీనగ్రంథాలు అన్నీ సంస్కృత భాషలో ఉన్నాయని,వాటిని ఆరోజుల్లో పండితులకు మినహా పామరులకు అర్థం అయ్యే పరిస్థితి లేదు. ఫలితంగా అవి అంతగా ప్రజల బుర్రల్లోకి ఎక్కలేదు. దాంతో పాటు నిమ్న కులాలవారికి సంస్కృత భాష అందుబాటులో లేకపోవడం కూడా ఒక కారణం.భారతీయ మేధావులు, సంస్కృత పండితులు ఈనాటి ఆధునిక విజ్ఞానం ఎన్నో ఏళ్ల నాడే భారతీయులు కనుగొన్నారని చెప్పడమే కాని దానిని ప్రాచీన గ్రంథాల నుంచి వెలికి తీయడం లేదు.ఆ ప్రయత్నం కూడా ప్రభుత్వాలు నుంచి లేదు. దానికి సంబంధించి పరిశోధనలకు ప్రోత్సాహం కూడా లేదు.ప్రస్తుత కేంద్రప్రభుత్వం సనాతన ధర్మాన్ని కాపాడతానని చెప్పుకుంటున్నది. హిందూత్వం కాపాడతామని పదేపదే ప్రకటనలు ఇస్తున్నది. వేదాల్లో సమస్త విజ్ఞానం పొందుపరచబడి ఉందని అధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. మరి మనవేదవాఙ్మయం,మన రుషులు చెప్పిన విజ్ఞానం వెలికితీసినప్పుడే మన భారతీయులు కనుగొన్నారని చెప్పగలం.అందుకు తీవ్రంగా పరిశోధనలు జరగాలి.అందుకు మేధావులను, యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి. ప్రాచీన సంస్కృత గ్రంథాలు తిరగతోడాలి. వాటిలోని జ్ఞానం వెలికి తీయాలి. అందుకు ప్రభుత్వాలు కావలసిన నిధులు కేటాయించాలి.కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా అవసరమైన ఆర్థిక సంపత్తి కల్పించాలి.కాని పరిశోధనలకు ఈ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా నిధులను పెంచాల్సింది పోయి తగ్గిస్తున్నదని మేధావులు విమర్శిస్తున్నారు. ఇకనైనా కేంద్రంలోని కూటమి ప్రభుత్వం భారతీయతను పెంచే ప్రాచీన సంస్కృత గ్రంథాల పరిశోధనకు నిధులు పెంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

**- యం.వి.రామారావు, 8074129668**

# విచిత్ర ఆలయం - బ్రహ్మాలయం !!

ప్రపంచంలో అనేక పర్యాటక ప్రదేశాలున్నాయి. పుణ్యక్షేత్రాలయితే లెక్కకు మించిఉన్నాయి. అయితే ఆధ్యాత్మికంగాను విజ్ఞానయుతంగాను పేరుపొందిన ప్రదేశాలు మాత్రం కొన్నే ఉన్నాయి. మన దేశంలో విష్ణువు, శివుడు, శక్తి రూపాలకు ఆలయాలున్నాయి కానీ బ్రహ్మకు ఆలయం లేదు. అయితే రాజస్థాన్‌లోని పుష్కర్‌లో మాత్రం బ్రహ్మకు ఆలయం ఉంది. రాజస్థాన్‌లోని పుష్కర్‌లో ఉండే ఈ ఆలయాన్ని అనేకమంది దర్శిస్తారు.

రాజస్థాన్ రాష్ట్రంలో హిందూ ముస్లింలకు పవిత్రమైన పుణ్యక్షేత్రాలు రెండు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఒకటి అజ్మీర్ అయితే మరొకటి పుష్కర్. ఈ రెండు జంటనగరాల్లా అతి దగ్గరలో ఉంటాయి.

అజ్మీర్ నుంచి పది కిలోమీటర్ల దూరంలో పుష్కర్ పట్టణం ఉంది. బద్రీనాథ్ జగన్నాథ్ రామేశ్వరం ద్వారక ఈ నాలుగు క్షేత్రాలను దర్శించినవారు కచ్చితంగా పుష్కర్‌లో స్నానం చేయాలని అక్కడున్న చతుర్ముఖ బ్రహ్మ దర్శనంతో సంపూర్ణతీర్థయాత్ర పూర్తవుతుందని పండితులు చెబుతారు. అందుకే పుష్కర్‌ను హిందువుల తీర్థరాజ్‌గా భావించి గౌరవిస్తారు. ప్రపంచంలోని మొదటి పది పుణ్యక్షేత్రాల్లోను పౌరాణికంగా ప్రాచుర్యం పొందిన పంచ సరోవరాల్లో పుష్కర్ ఒకటి. దీన్ని పురాణాలు ఆది తీర్థంగా పేర్కొన్నాయి. కార్తీకపౌర్ణమినాడు పుష్కర్ తీర్థంలో ఒకసారి మునిగితే వంద సంవత్సరాలపాటు యజ్ఞఫలం దక్కుతుందట. పుష్కర్‌లో స్నానం చేయడానికి 52 ఘాట్లున్నాయి. ఇక్కడి పూజారులు చనిపోయిన వారికి పిండప్రదానాలు చేయిస్తారు. ఇక్కడ బ్రహ్మ కొలువై ఉన్నాయి. ఆయనకు ఎడమన గాయత్రీదేవి కుడివైపున అమ్మవార్లున్నారు. పుష్కర్‌లోని సరస్సులకు అక్కడున్న బ్రహ్మదేవాలయానికి ఉన్న స్థలపురాణం ఆసక్తికరంగా ఉంటుంది.

పూర్వం వజ్రనాభుడనే రాక్షసుడుప్రజలను హింసిస్తూ ఉండేవాడట. అదిచూసి ఆగ్రహించిన బ్రహ్మ తన చేతిలోని తామరపువ్వునే విసిరి ఆ రాక్షసుడిని సంహరించి ప్రజలను రక్షించాడట. అలా పువ్వు నుంచి రాలిన రేకులు పడిన ప్రదేశాల్లో మూడు సరస్సులు ఏర్పడ్డాయి. అవే జ్యేష్టపుష్కర్ మధ్యపుష్కర్ కనిష్టపుష్కర్ పువ్వురాలిన చోటుకాబట్టి పుష్కర్ అనేపేరు పెట్టారట.

లోకకల్యాణం కోసం అక్కడే యజ్ఞం చేయాలని సంకల్పించి బ్రహ్మ ముహూర్తానికల్లా సరస్వతీదేవిని తీసుకురమ్మని నారదుడికి చెప్పాడు. అప్పటికే సత్యలోకంలో సరస్వతి సిద్ధంగా ఉన్నా నారదుడి సలహా మేరకు లక్ష్మీ పార్వతులతో కలసి వెళదామని వారి కోసం వేచిచూస్తుండిపోయింది. ఆమె ఎంతకీ రాకపోవడంతో బ్రహ్మ ఆందోళన చెందాడు. యజ్ఞవాటిక దగ్గర ముహూర్తం మించడంతో క్రతువు పూర్తిచేసేందుకు బ్రహ్మ ఆ దగ్గరలోని గుజ్జర కుటుంబానికి చెందిన గాయత్రిని పెళ్లాడి ఆమెతో యజ్ఞం ప్రారంభిస్తాడు. యజ్ఞం పూర్తయ్యే సమయంలో సరస్వతీదేవి అక్కడికి వచ్చి ఆగ్రహంతో అక్కడున్నవారందరినీ శపిస్తుంది.

బ్రహ్మను ఆమె వృద్ధుడవై పొమ్మని ఆయనకు ఎవరు ఆలయాలు కట్టి పూజించరాదని శపించింది. శ్మశానంలో భూతప్రేతగణాలతో జీవించమని ఈశ్వరుడిని శపించింది. మానవజన్మ ఎత్తి భార్యావియోగంతో బాధపడమని విష్ణువును శపిస్తుంది. మిగిలిన దేవతలు లాగా బ్రహ్మకు ఆలయాలు లేకపోవడానికి ఆయన ఎక్కడున్నా వృద్ధరూపంలో కనిపించడానికి ఇదే కారణమని పద్మపురాణం చెబుతోంది.

తర్వాత ఆమె తపస్సు చేసుకోవడానికి రత్నగిరి కొండకు వెళ్లింది. అందుకు గుర్తుగానే ఆ కొండమీద సావిత్రిదేవి ఆలయం ఉంది. సరస్వతిదేవినే సావిత్రిదేవి అని పిలుస్తారు.

**ప్రస్తుతం పుష్కర్‌లోని బ్రహ్మదేవాలయం 14వ శతాబ్దంనాటిది.**

అంతకు ముందున్నది 2 వేల సంవత్సరాలనాటిది. దాన్ని ఆదిశంకరాచార్యులు దర్శించి పునర్‌నిర్మించారని చెబుతారు. ఆలయంలో నాలుగు ముఖాలతో చతుర్ముఖ బ్రహ్మ కొలువుదీరి ఉన్నాడు. ఆయనకు ఎడమవైపున గాయత్రీదేవి ఉంటుంది. ఇక్కడ రోజు సనాతన సంప్రదాయ పద్ధతిలో బ్రహ్మకు పూజలు నిర్వహిస్తున్నారు. అయితే గర్భగుడిలోగల స్వామి విగ్రహాన్ని పెళ్లయిన పురుషులు పూజించరాదు. కేవలం సన్యసించినవారు మాత్రమే పూజించాలి. మరోషరతుకూడా ఉంది.

అదేమిటంటే పుష్కర్‌లోని పరాశర గోత్రికులు మాత్రమే ఈ ఆలయంలో బ్రహ్మను పూజించాలనే నిబంధన ఉంది. కార్తిక మాసంలో దీపావళి తర్వాత వచ్చే ఏకాదశినుంచి పౌర్ణమిదాకా పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతాయి. ఆ సమయంలో వేలాది భక్తులు సరస్సులో స్నానంచేసి బ్రహ్మను దర్శిస్తారు. కార్తికమాసంలోనే పుష్కర్ జాతర జరుగుతుంది.



దీపావళితర్వాత వచ్చే ఏకాదశితో మొదల్కె పూర్ణిమ వరకు ఈ జాతర జరుగుతుంది. ఈ జాతరలో ఒంటెల సంత ప్రధానాకర్షణ. భక్తులు బ్రహ్మను దర్శించాక సావిత్రి గాయత్రి అగస్త్యుడి ఆలయాలను దర్శిస్తారు. ఇక్కడున్న సావిత్రిదేవి విగ్రహం కూడా ఆగ్రహంగానే చూస్తున్నట్టు ఉంటుంది. ఈ ఆలయాన్ని దర్శించిన భక్తులు తప్పకుండా దగ్గరలోని జైసల్మేర్‌తో బాటు మౌంట్ అబూలోని పాలరాతి దేవాలయాలను, దిల్‌వాలా ఆలయాలను సందర్శించడానికి ప్రయత్నిస్తారు.

గ్వాలియర్‌ను పాలించిన సింధియారాజులకు మంత్రిగా ఉన్న గోకుల్‌చంద్‌ఫరేక్ అనే ఆయన బ్రహ్మపురాతన ఆలయాన్ని నిర్మించాడన్న కథనం ఉంది. గర్భగుడిలో అక్షరమాల కమండలం దర్భ పుస్తకం పట్టుకున్న చతుర్ముఖబ్రహ్మ దర్శనమిస్తారు.

ఆలయం లోపలగోడలకు వందలకొద్దీ వెండినాణాలు అంటించి ఉంటాయి. భక్తులు తమపేర్లు చెక్కిన నాణాలను కానుకలుగా సమర్పిస్తారు. మరొక విచిత్రమైన దేవాలయం పంజాబులో ఉంది.

**- యామిజాల జగదీశ్**

### ఏపీడబ్ల్యూజేఎఫ్ అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీగా
## హెచ్ఎంటీవీ జగదీష్ నియామకం



చోడవరం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా సర్వ సభ్య సమావేశం ఈ రోజు స్థానిక రోటరీ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ను జాతీయ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు ఆధ్వర్యంలో ప్రకటించగా చోడవరం హెచ్ఎంటీవీ రిపోర్టర్ వంటాకు. జగదీష్ బాబు ను అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం తో చోడవరం ప్రెస్ క్లబ్ నుండి పలువురు జర్నలిస్ట్ లు తమ అభినందనలు తెలియజేసారు.

## క్షయ రహిత జిల్లాగా ప్రకటించడమే లక్ష్యం
### ఐటిడిఏ ఇన్చార్జి పి. ఓ. జెసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ

పాడేరు, (విశాఖ సమాచారమ్):- క్షయ రహిత జిల్లాగా ప్రకటించడమే అందరి లక్ష్యమని ఐటిడి ఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా వైద్యారోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు క్షయవ్యాధిపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఇంఛార్జి ప్రాజెక్టు అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షయ వ్యాధి లక్షణాల గురించి వివరించారు. క్షయ వ్యాది గ్రస్తుల నుండి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ జేసారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. వ్యాధి గ్రస్తులతో సక్రమంగా ఆరు నెలలు మందులు వాడించాలని చెప్పారు. జిల్లాలో 923 మంది క్షయ భారిన పడ్డారని పేర్కొన్నారు. జిల్లాలో 17 పంచాయతీలను క్షయ రహిత పంచాయతీలుగా ప్రకటించారని చెప్పారు. క్షయ వ్యాధి రోగులకు వైద్య అందించేటప్పుడు వైద్య సిబ్బంది రెండు మాస్కులు ధరించాలని అన్నారు. వైద్య సిబ్బందికి క్షయ వాధిపై పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా మాట్లాడుతూ క్షయ వ్యాధి గురించి చర్చించాలని చెప్పారు. సకాలంలో క్షయ వ్యాధిని గుర్తించి పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తే పూర్తిగా నయమవుతుందన్నారు. రెండు వారాలకు పైబడి కఫంతో కూడిన దగ్గు వస్తే క్షయ పరీక్షలు చేయించాలన్నారు. క్షయ వాధి నివారణకు సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి ఉత్తమ సేవా ధృవపత్రాలను పంపిణీ చేసారు. ముందుగా టీవీ బ్యాక్టీరియాని కనిపెట్టిన రాబర్ట్ కాచ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. రాబర్ట్ కోచ్ 1882 మార్చి 24న టీవీ బ్యాక్టీరియాను కనిపెట్టారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వేంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల మైక్రోబయాలజీ హెచ్ ఓ డి శ్రీకాంత్ రెడ్డి, పల్మనాలజిస్ట్ డా. ప్రియాంక దర్శిని, ఎస్పి ఎన్ డా. వివేక వర్ధిని, డిటిసి మెడికల్ ఆఫీసర్ డా. సత్యనారాయణమ్మ, కో ఆర్డినేటర్ సంధ్య, డాట్స్ సూపర్ వైజర్ రామరాజు, వైద్య సిబ్బంది, ఎ ఎన్ ఎం ట్రైనింగ్ సెంటర్ ట్రైనీ ఎ ఎన్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## Spoken English -11

11. HOW WAS YOUR DAY?- మీ రోజు ఎలా వుంది?

Really good!- చాలా గొప్పగా వుంది.

Pretty uneventful.- ఏమీ లేదు

(This means that nothing particularly special or interesting happened during the day.)

Very productive.- చాలా పనులు చేసాను

Super busy.- ఖాళీ లేదు

A total nightmare.- -మొత్తం భయంకరంగా వుంది.

(A “nightmare” is a terrible, scary dream. Describing an experience as a “nightmare” means it was horrible.)

12. DID YOU LIKE THE MOVIE?- నీవు సినిమాను ఇష్టపడ్డావా?

It was fantastic.- ఇది చాలా అద్భుతంగా వుంది.

It was terrible.- ఇది భయానకంగా వుంది.

It wasn't bad.- అంత దరిద్రంగా ఏమీ లేదు.

It's one of the best I've ever seen. నేను చూసిన వాటిలో ఇదొక మంచి చిత్రం.

No, I didn't think it lived up to the hype.- లేదు, ప్రచారం చేసినంత గా లేదు.

(This means the movie was not as good as its publicity presented.)

13. HOW WAS THE PARTY?- పార్టీ ఎలా వుంది?

Crazy – it was absolutely packed.- క్రేజీగా వుంది. ఇది మొత్తం జనంతో కిక్కిరిసి పోయింది.

("Packed" means it was crowded; there were very many people there.)

Small, but fun.- చిన్నగా వున్నా ఆనందంగా వుంది.

Boring – I couldn't wait to get outta there.- బోరింగ్- బయటకు వచ్చేంత వరకు నేను ఉండలేక పోయాను.

14. CAN YOU GIVE ME A HAND? - నీవు నాకు సాయం చేయగలవా?

(This means "can you help me?" – often with a physical task like moving furniture or carrying a box.)

Of course!- సరే చూద్దాం!

I'd be glad to.- నాకు సంతోషంగా వుంది.

Will it take long?- ఎక్కువ సేపు పడుతుందా?

Sure – just a sec.- తప్పకుండా- సెకను పడుతుంది.

(This means "just a second" – you need the other person to wait one moment before you can help them.)

Sorry – I'm a bit busy at the moment.- సారీ- ఆ సమయంలో నేను పని మీద వుంటాను.

15. WHAT HAVE YOU BEEN UP TO LATELY?- ఈ మధ్యన నీవు ఏమి చేస్తున్నావు?

(This question means "What have you been doing recently?" – you can answer it in the present perfect continuous)

I've been working a lot.- చాలా పని చేస్తున్నాను.

Mostly studying.- ఎక్కువగా చదువుతున్నాను.

I've been taking it easy.-: నేను చాలా సులభంగా తీసుకున్నాను.

(This means "relaxing, not doing anything intense or stressful."

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**

# హైకోర్టు కీలక తీర్పును వెంటనే అమలు చేయాలి



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- సబ్బవరం మండలం వంగలి పెట్రోయూని వర్సటి భూసేకరణ లో గౌవర హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా బుధవారం అయిన ఓప్రకటన విడుదల చేసారు. వంగలి పెట్రోయూని వర్సటి భూసేకరణ లో వ్యవసాయ కూలీ లకు కూడా పునరావాస చట్టం ప్రయోజ నాలను పూర్తిస్థాయిలో అందించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పిందని తెలిపారు. విశాఖ పట్నం జిల్లో పెట్రోలియం యూని వర్శిటీ భూసేకరణ కేసును విచారించిన జస్టిస్ రావు రఘు నందన రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు డివిజన్ బెంచ్ ఈ మేరకు శుక్రవారం కీలక తీర్పు నిచ్చిందని తెలి పారు. వ్యవసాయ కూలీలకు పూర్తి స్థాయిలో పునరావాస ప్రయోజ నాలను ఇచ్చి తీరాలని స్పష్టం చేసి దన్నారు కేవలం పరిహారం ఇచ్చామని చెబితే సరిపోదని,పునరావాస చట్టం కింద అందే ప్రతి ప్రయోజనం వ్యవసాయ కార్మికులకు కూడా ఇచ్చి తీరాలి' అని స్పష్టం చేసిందని అన్నారు. భూసేకరణ చట్టం-2013 లో నిర్దే శించిన నిబంధనల మేరకు పునావాసం, నిర్మాణం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలు చేయాలని దిశా నిర్దేశం, చేసిందని అన్నారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వుల్ని నాలుగు వారాల్లోగా ప్రభుత్వం జారీ చేయాలని ఆదే శించిందని తెలిపారు. డి ఫాం పట్టాలు లేకుండా భూమిని సాగు చేసుకునే వాళ్లుకు పరిహారం ఇవ్వక పోయినా, 2013 భూసేకరణ చట్ట నిబం ధనల ప్రకారం ఇతర పున రావాస ప్రయో జనాలను కల్పించాలని పేర్కొందని తెలి పారు. పెట్రోలియం యూనివర్సిటీ నిమిత్తం భూ సేకరణ చేస్తున్న ప్రాంతాల్లో డి ఫాం పట్టాలున్న అసైన్డులకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా చెల్లించాల్సిందే నని తెలిపారు. వీళ్లకు 2013 భూసేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాలందని అన్నారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలిలో పెట్రోలియం యూనివర్సిటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ) నిమిత్తం రాష్ట్రం 201.8 ఎకరాల భూమి కేటాయింపునకు 2016, 2017 సంవత్సరాల్లో ఆదేశాలిచ్చిందని. అందులో 20.88 ఎకరాల భూమి పై వివాదం ఏర్పడిందని తెలిపారు. యాజమాన్య హక్కుల కోసం గవరరామూనాయుడుతో సహా 73 మంది 2016 నుంచి 2022 ఏడాది వరకు పిటిషన్లు వేశారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని వాళ్ల తరఫు సీనియర్ అడ్వొకేట్ కేఎస్ మూర్తి, లాయర్లు జై భీమారావు, ఎస్వీఎస్ ఎస్ శివరాం వాదించారని అన్నారు. మార్కెట్ విలువ రూ.13 లక్షలు ఉండగా, కేవలం రూ.7 లక్షలు మాత్రమే ఇస్తున్నారన్నారని, భూమిని సాగు చేసే వాళ్లల్లో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలే నని అన్నారు. రాష్ట్రం తరఫున స్పెషల్ ప్లీడర్ సింగమనేని ప్రణతి ప్రతివాదన చేస్తూ, అసైనీలకు ఎకరాకు రూ.7 లక్షలు చొప్పున పరిహార చెల్లింపులు చేశామన్నారు. ఎకరాకు రూ.13 లక్షలను మార్కెట్ విలువ కింద చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. డీ ఫాం పట్టాలు లేని వారికి కూడా పరిహారం ఇచ్చి నందున పునరావాసం చెల్లించక్క ల్లేదన్నా వాదనల తర్వాత హైకోర్టు వంగలి గ్రామం లో మార్కెట్ విలువను 2013లో ఎకరాకు రూ.7 లక్షలుగా ఉందని చెప్పింది. 2017 లో రూ.8 లక్షలు, 2019లో ఎకరాకు రూ. 8.5 లక్షలు, 2025 ఫిబ్రవరిలో ఎకరాకు రూ.18 లక్షలని గుర్తు చేసింది. కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారుల మధ్య జరిగిన అధికారిక లావాదేవీల్లో ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా నిర్ణయించారని తెలి యజేసింది. కాబట్టి, అసైన్ లకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారం చెల్లించాలని ఆదేశించిందని అన్నారు. 2013 భూ సేక రణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరి హారాలను వడ్డీతో సహా చెల్లించాల్సిం దేనని తీర్పు చెప్పిందని అన్నారు భూమినే నమ్ము కున్న వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పో యిన వారికి పునరావాస ప్యాకేజీ ప్రయోజ నాలు కల్పించాలందని తెలిపారు. ఈ మేరకు నాలుగు వారాల్లోగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని హైకోర్టు కీలక తీర్పు వెలువరించిం దని తెలిపారు గౌవర హైకోర్టు ఇచ్చిన తీర్పు ను ప్రభుత్వ గౌరవించి వెంటనే అమలు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పలు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందిన వారికి ఉద్యోగ పత్రాలను అందజేశారు. అలాగే కాకినాడ కైట్ కాలేజీలో చదివిన నర్సీపట్నం విద్యార్థులకు కూడా స్పీకర్ గారి చేతుల మీదుగా ఉద్యోగ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను టెక్నికల్ మినిస్టర్‌గా పనిచేసిన సమయంలో నర్సీపట్నంలో పాలిటెక్నిక్ కాలేజీ స్థాపించామని గుర్తు చేసుకున్నారు. ఆరంభంలో డిప్లొమా, ఈసీఈ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులు మాత్రమే ఉండగా, 1986లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభించామని తెలిపారు. 40 సీట్లతో ప్రారంభమైన ఈ కోర్సులు ప్రస్తుతం 66 సీట్లకు పెరిగాయని, ప్రతి కోర్సులో సుమారు 75 శాతం మంది విద్యార్థులు చేరుతున్నారని అన్నారు. పాస్ శాతం 75 నుంచి 96 శాతం వరకు ఉందని, ఈ విద్యాసంస్థ నుంచి పాసైన విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది క్యాంపస్ సెలెక్షన్లలో ఈసీఈ బ్రాంచ్‌లో 50 మంది, మెకానికల్ బ్రాంచ్‌లో 39 మంది, మైనింగ్ బ్రాంచ్‌లో 6 మంది సహా మొత్తం 95 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. అదేవిధంగా నర్సీపట్నం పాలి టెక్నిక్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటి లిజెన్స్ ఏఐ కోర్సులు కూడా తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా క్లాస్ రూమ్స్, మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తానని తెలిపారు. కాకినాడలో ఉన్న కైట్ విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటలపై నడిపిస్తున్నాయని అయ్యన్నపాత్రుడు అభిప్రాయ పడ్డారు. 2001లో పోతుల వేంకట విశ్వం ప్రారంభించిన ఈ విద్యా సంస్థల్లో నర్సీపట్నం సహా పరిసర ప్రాంతాల నుంచి ప్రతి సంవత్సరం 100 మందికి పైగా విద్యార్థులు చేరుతున్నారని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో నర్సీపట్నం విద్యార్థులు ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, ఐ ఐ టీ హైదరాబాద్, కె హబ్ వంటి క్లబ్‌లలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్స్‌లో నర్సీపట్నం మరియు పరిసర ప్రాంతాల విద్యార్థుల్లో 42 మంది అమెజాన్, ఇన్ఫోసిస్, మిరాకిల్, పీపుల్ టెక్, మహేంద్ర వంటి ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి కైట్ విద్యాసంస్థలు విశేష కృషి చేస్తున్నాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, తాసిల్దార్ రామారావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏయూ ఆర్‌జెడి నాగేశ్వరావు, ప్రిన్సిపల్ జీవి రామచంద్రరావు, హెచ్ఓడిలు సిహెచ్‌వి నరసింహం, రవీంద్రనాథ్, డాక్టర్ కె ఫణి కృష్ణ, కైట్ కాలేజ్ డైరెక్టర్ సురేఖ, ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 114 అంగన్వాడీలలో పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, (విశాఖ సమాచారమ్):- అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టలు పాడేరు, చింతూరు, రంపచొడవరం డివిజన నందు అంగన్వాడీ కేంద్రములలో అంగన్వాడీ కార్యకర్తలు 7 పోస్టులు, ఆయాలు 56 పోస్టులు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు 27 పోస్టుల మరియు పియం జనమన్ స్కీం లో కొత్త గా మంజురైన అంగన్వాడీ కేంద్రములలో ఆయాలు 24 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్దుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2025 మార్చ్ 26 నుండి ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలు,ఆయా మరియు మినీ అంగన్వాడీ కార్యకర్తలు పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2025 జులై 1 నాటికి అభ్యర్థులు 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21 సంవత్సరాల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18 సంవత్సరాలు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ /క్రిషి / ప్రీ స్కూల్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇంటర్ మీడియట్ బోర్డు వారిచే లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికేట్ కలిగిన వారు లేదా ఈ సి ఇ వర్కర్ గా పనిచేయుచున్న వారికీ (ప్రైవేటు స్కూల్స్, కాన్వెంట్స్ పనిచేస్తున్నవారి దరఖాస్తులు పరిగణించబడవు) కలిగి ఉన్న అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాథ, క్రెచ్ హెూమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మరియు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుంది అని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. పూర్తి వివరములకొరకు సంబంధిత ఐసిడి ఎస్ నందు సంప్రదించగలరు అని తెలిపారు.

# 17వ విడత సామాజిక ప్రజా వేదిక కార్యక్రమం



వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకము 2023-2024 సీజన్ లో జరిగిన లేబర్, మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా జరిగిన పనులపై 17వ విడత సామాజిక ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి వైఎస్ఆర్సిపి మండల పార్టీ ప్రెసిడెంట్ మరియు బోయల కంతాడా సర్పంచ్ బాబురావు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా అధికారులు తో హాజరై సమీక్ష నిర్వహించారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## బ్యాంక్ ఆఫ్ బరోడాలో 146 ఖాళీలు




బ్యాంక్ ఆఫ్ బరోడా ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 15వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు - ఖాళీలు**

1. డిప్యూటీ డిఫెన్స్ బ్యాంకింగ్ అడ్వైజర్(డీడీబీఏ): 01
2. ప్రైవేట్ బ్యాంకర్- రేడియన్స్ ప్రైవేట్: 03
3. గ్రూప్ హెడ్: 04
4. టెరిటోరి హెడ్: 17
5. సీనియర్ రిలేషన్‌షిప్ మేనేజర్: 101
6. వెల్త్ స్ట్రాటజిస్ట్(ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్సూరెన్స్): 18
7. ప్రొడక్ట్ హెడ్- ప్రైవేట్ బ్యాంకింగ్: 01
8. పోర్ట్‌పోలియో రీసెర్చ్ అనలిస్ట్: 01

మొత్తం అప్రెంటిస్ ఖాళీల సంఖ్య: 146

**ఎన్‌సీఆర్‌టీసీలో ఇంజినీర్ పోస్టులు**

**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: డిప్యూటీ డిఫెన్స్ బ్యాంకింగ్ అడ్వైజర్ పోస్టుకు 57 ఏళ్లు, ప్రైవేట్ బ్యాంకర్‌కు 33 - 50 ఏళ్లు, గ్రూప్ హెడ్‌కు 31-45 ఏళ్లు, టెరిటోరి హెడ్‌కు 27-40 ఏళ్లు, సీనియర్ రిలేషన్‌షిప్ మేనేజర్, వెల్త్ స్ట్రాటజిస్ట్(ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్సూరెన్స్), ప్రొడక్ట్ హెడ్‌కు 24 - 45 ఏళ్లు, పోర్ట్‌పోలియో రీసెర్చ్ అనలిస్ట్‌కు 22 - 35 ఏళ్లు.

జీతం: సంవత్సరానికి డిప్యూటీ డిఫెన్స్ బ్యాంకింగ్ అడ్వైజర్‌కు రూ.18,00,000, ప్రైవేట్ బ్యాంకర్‌కు రూ. 14,00,000 - రూ. 25,00,000, గ్రూప్ హెడ్‌కు రూ.16,00,000 - రూ.28,00,000, టెరిటోరి హెడ్‌కు రూ.14,00,000 - రూ. 25,00,000, సీనియర్ రిలేషన్‌షిప్ మేనేజర్‌కు రూ.8,00,000 - రూ.14,00,000, వెల్త్ స్ట్రాటజిస్ట్‌కు రూ.12,00,000 - రూ.20,00,000, ప్రొడక్ట్ హెడ్‌కు రూ.10,00,000 - రూ.16,00,000, పోర్ట్ పోలియో అనలిస్ట్‌కు రూ.6,00,000.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.600, ఎస్సీ, ఎస్టీ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.100.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు చివరి తేదీ: 15-04-2025.

## నేషనల్ లా యూనివర్సిటీ నాగ్‌పూర్‌లో ఖాళీలు




నాగ్‌పూర్‌లోని నేషనల్ లా యూనిర్సిటీ ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 15వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు-ఖాళీలు**

1. డిప్యూటీ లైబ్రేరియన్: 01
2. డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్: 01
3. డిప్యూటీ రిజిస్ట్రార్: 02
4. ఇంజినీర్ కమ్ ఎస్టేట్ ఆఫీసర్: 01
5. అసిస్టెంట్ రిజిస్ట్రార్: 02
6. ప్లేస్‌మెంట్ ఆఫీసర్: 01
7. ఫిజికల్ ఎడ్యుకేషన్ కమ్ స్పోర్ట్స్ ఆఫీసర్: 01
8. జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్: 05
9. లైబ్రరీ రీస్టోరర్: 02
10. జూనియర్ గార్డేనర్: 01

మొత్తం ఖాళీల సంఖ్య: 17

**సమీర్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్ ఉద్యోగాలు**

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో మాస్టర్ డిగ్రీ, బీటెక్(సివిల్), ఎంబీఏ, ఎల్ఎల్ఎం, డిగ్రీ, ఎనిమిదో తరగతి ఉత్తర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 18 - 38 ఏళ్లు ఉండాలి.

జీతం: నెలకు డిప్యూటీ లైబ్రేరియన్‌కు రూ. 2,00,000, డిప్యూటీ రిజిస్ట్రార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌కు రూ.1,20,000, యూనివర్సిటీ ఇంజినీర్ కమ్ ఎస్టేట్ ఆఫీసర్‌కు రూ.1,18,000, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు రూ.85,000, ఫిజికల్ ఎడ్యుకేషన్ కమ్ స్పోర్ట్స్ ఆఫీసర్‌కు రూ.85,650, లైబ్రరీ రీస్టోరర్, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్‌కు రూ.30,000, జూనియర్ గార్డెనర్‌కు రూ.23,000.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 15

## ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఏప్రిల్ నుంచి విద్యా సమాచారం



**అమరావతి:** ఇంటర్మీడియట్ ప్రవేశాల షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ విద్యా మండలి విడుదల చేసింది. ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులను ఏప్రిల్ నుంచి విక్రయిస్తారు. ఏప్రిల్ ఏడు నుంచి మే 31 వరకు ప్రవేశాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 7 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. రెండో ఏడాది విద్యార్థులకు ఏప్రిల్ ఒకటి నుంచి తరగతులు ఉంటాయి.



## కం(ట్రం)పు కొట్టారు..!

ఈ తమాషా చూడండి...
ఒక బ్రిటిష్ డాక్టర్ ఇలా అన్నాట్ట..

మా దేశంలో వైద్యరంగం చాలా ముందుకి వెళ్ళింది..
ఈ మధ్యనే మా దేశంలో
ఒక మనిషి లివర్లో కొంత భాగం తీసి వేరే మనిషిలో అమర్చితే
వేసిన వ్యక్తికి ఇప్పుడు ఆకలి పెరిగిపోయి ఉద్యోగం .. ఉద్యోగం అంటూ గోల పెట్టేస్తున్నాడు..

అది విని జర్మన్ వైద్యుడు
ఇలా మొదలెట్టాడు డబ్బా...

ఓస్..మీ వైద్యుడు చేసింది అంత గొప్ప పనేమీ కాదు..
మా డాక్టర్ సార్ అయితే ఒక మనిషి మెదడులో కొంత బాగం తీసి వేరే వ్యక్తికి వేస్తే..నాలుగు వారాల్లోనే ఆ వ్యక్తి తేరుకుని
ఉద్యోగం కోసం వేట మొదలెట్టాడు తెలుసా...

ఈ ఇద్దరూ ఇలా స్వోత్కర్షకు పోతుంటే రష్యన్ ఆగుతాడా..
మా దేశ వైద్యులైతే ఏకంగా గుండే మార్చేసారు..
ఇప్పుడు ఆ గుండె వేయించుకున్న వ్యక్తి హుషారెక్కి ఉద్యోగం కోసం తెగ తిరిగేస్తున్నాడు..

అంతా విని అమెరికన్ నర్మగర్భంగా నవ్వి ఇలా తేల్చేశాడు..

మీ దేశాలన్నీ మా దేశం ముందు తీసికట్టే తెలుసా..
ఈ మధ్యన మేము మెదడు..గుండె .. కాలేయం ..అస్సలు ఏదీ సరిగ్గా పని చెయ్యని వ్యక్తిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నాం..

ఇప్పుడు మా దేశంలో అందరూ ఉద్యోగాలు పోతాయనే భయంలో ఉన్నారు..!

స్వేచ్ఛానువాదం..
సురేష్..9948546286

## అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న గౌరిశంకర్



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):–** ఈ నెల 25,26 తేదీలలో ఉస్మానియా విశ్వావిద్యాలయం వేదికగా కేంద్రియా భాషా ప్రాధికార సంస్థ, తెలుగు భాషా వేదిక, ఉస్మానియా విశ్వావిద్యాలయం తెలుగు విభాగం సంయుక్తంగా నిర్వహించన పదమూడవ అంతర్జాతీయ భాషా శాస్త్రవేత్తల సదస్సులో గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ తెలుగు విభాగధిపతి, కదా రచయిత భమిడిపాటి గౌరిశంకర్ పాల్గొన్నారు.నూతన విద్యా విధానం భారతీయ భాషలు అనే అంశం పైన అయన పత్ర సమర్పణ చేసి ప్రసంశలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గురజాడ విద్యా సంస్థల అధినేత జి. వి. స్వామి నాయుడు,కళాశాల ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కె. వి. వి. సత్యన్నారాయణ, డా. మార్తండ కృష్ణ, సీతారాం నాయుడు, మేజర్ వి. మహేష్ తదితరులు అభినందించారు.

## ఇంటర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్



**సాలూరు, (విశాఖ సమాచారమ్):–** వేసవి సెలవుల్లో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల్ని మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న కొన్ని ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరుతున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకటన ద్వారా తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాసి పది రోజులు పూర్తికాకముందే ద్వితీయ సంవత్సర సిలబస్ మొదలుపెట్టి క్లాసులు నిర్వహిస్తున్నారు. ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనీ రవికుమార్ తెలిపారు. విద్యార్థుల్ని మానసిక ఒత్తిడికి గురి చేయడం వలనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు గాడ నిద్ర వీడి స్పందించాలని కోరారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతాం హెచ్చరించారు. ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉందని విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలని అని తెలిపారు.

## 29న నూకాలమ్మ తల్లి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):–** పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో ఈనెల 29న శనివారం శ్రీశ్రీ నూకాలమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అమ్మవారు అలయం వద్ద గోడపత్రికను విడుదల చేశారు.

## అయ్యన్న విద్యాసంస్థలలో రంజాన్ పండుగ



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):–** సర్వమతాల పండగలను సమభావంతో వేడుకగా చేసే ఇక్కడి అయ్యన్న విద్యా సంస్థల యాజమాన్యం రంజాన్ పండగను కూడా మత సామరస్యానికి ప్రతీకగా విద్యా సంస్థల ప్రాంగణంలో బుధవారం ముందస్తుగా అత్యంత భక్తి శ్రద్దలతో రంజాన్ ఈద్ ను చేశారు. అల్లాపై భక్తి శ్రద్దలతో నెలరోజులపాటు చేసే ఉపవాస పండగలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏటా ముస్లింలు చేసుకునే రెండు పండగలలో మొదటి పండగ రంజాన్ అని చెప్పారు. ఈ పండగ విశిష్టతను, పండగ సందర్భంగా ముస్లింలు పాటించే ఉపవాస ప్రాముఖ్యత గురించి ముస్లిం విద్యార్థులు వివరించారు. నెలరోజుల పాటు నియమ, నిష్టలతో దీక్షలా ఉపవాసం పాటిస్తూ "అల్లా" ను ఏది కోరితే అది నెరవేరుతుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం అని చెప్పారు.రంజాన్ పండగకు సంబంధించి ఖురాన్ లో పొందుపరచిన ప్రాముఖ్యత, విశిష్టతను సహచర విద్యార్థులకు తెలియజేశారు . ఈ సందర్భంగా విద్యార్థులందరికి ఇఫ్తార్ విందులో భాగంగా ఖర్జూరాలను, సేమియా పాయసంలను పంపిణీ చేశారు. విద్యార్థులందరూ ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో "ఈద్ ముబారక్" అని చెబుతూ ప్రేమాను రాగాలకు ప్రతీకగా పరస్పరం అలింగనం చేసుకున్నారు. ఈ పండగలో పాల్గొన్న అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, నూర్జహాన్ దంపతులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు చెప్పారు. భక్తి భావంతో ఘనంగా చేసిన రంజాన్ ముందస్తు వేడుకలో స్కూల్,జూనియర్, డిగ్రీ కాలేజీల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధృవపత్రాల వినియోగంపై అవగాహన కల్పించండి

### డి ఆర్ ఓ కె.పద్మలత

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** జిల్లాలో అత్యధిక శాతం గిరిజనులే ఉండడం, నిరక్షరాస్యులుగా ఉండడం వల్ల వారికి అవగాహన క్యాంపులు మరియు సమావేశాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఐటిడిఎ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం లో జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నెల వారి అవగాహనా కార్యక్రమంలో డిఆర్ఓ కె.పద్మలత మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో ధృవపత్రాలు జారీ చేయాలని, ధృవపత్రాల వినియోగం, ఉపయోగాలు, ధృవపత్రాలు పొందే విధానాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా కుల, ఆదాయం, జనన, మరణ ధృవపత్రాల జారీలో నిర్లక్ష్యం, అలస్య0 లేకుండా నాణ్యవంతంగా సేవలు అందించాలని సూచించారు . అదేవిధంగా మ్యుటేషన్లను పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలన్నారు.

ధృవపత్రాల జారీ లో ఏ విధమైన వివాదాలు కోర్ట్ కేసులు రాకుండా జాగ్రత్తలు తిసుకోవాలని సూచించారు. సకాలంలో ధృవపత్రాల జారీకి అన్ని చర్యలు తీసుకోవాలని, ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఫేక్ ధృవపత్రాలు జారీకాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ సేవ మరియు గ్రామా సచావాలయ పోర్టల్ నందు పెండింగ్ లో ఉన్న వివిధ ధృవ పత్రాల గురుంచి చేర్చించారు. జనన, మరణ మరియు వివాహాల గురుంచి సంబంధిత అధికారులకు సకాలం లో సమాచారం ఇవ్వాలని సచివాలయం సిబ్బందికి ఆదేశించారు. పై ధృవ పత్రాలు జారీ విషయం లో గ్రామ పంచాయితి సెక్రటరీలకు, డిజిటల్ అసిస్టెంట్ లకు మరియు గ్రామా రెవెన్యూ అధికారాలకు మార్గదర్శకాలతో సిర్యులర్ జారీ చేయాలనీ జిల్లా పంచాయతి, డివిజినల్ పంచాయతి మరియు డివిజినల్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ధృవ పత్రాలు ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా జారీ చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ లవ రాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, డివిజినల్ అభివృద్ధి అధికారి తేజ రతన్, ఇన్ చార్జ్ సబ్ రిజిస్టర్ కె.రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు నాగరాజు, పాడేరు డివిజన్ లోని 11 మండలాల ఎంపిడిఓలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

### - ఎంపీడీవోకి సిపిఎం పార్టీ వినత పత్రం

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** మండల కేంద్రం బుచ్చయ్యపేట లో ఉపాధి కూలీలు బకాయిలు చెల్లించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట ఎంపీడీవోకి విజయలక్ష్మి కి ఉపాధి కూలీల సమస్యల పైన వినత పత్రం అందజేశారు. బుచ్చయ్యపేట గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత 8 వారాల నుంచి పనిచేయడం తప్ప బిల్లులు రాకపోవడం వల్ల కూలీలందరూ అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి బకాయి బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరకు వంద రోజులు పని దినాలు కల్పించాలని ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలిఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు ఎటువంటి ప్రమాదాలు జరిగిన గాయాలైన మెడికల్ ఖర్చు కూడా ప్రభుత్వమే ఇవ్వాలని ఉపాధి కూలీలకు ష్లే సిప్పులు ఇవ్వకపోవడంతో ఏ రోజు ఎంత కూలి వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు పని కల్పించాలని తక్షణమే 8 వారాలు ఉపాధి బిల్లులు చెల్లించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఓ ప్రకటన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీమండల కన్వీనర్ ఎస్వీ నాయుడు, పి. సాంబశివరావు, ఈశ్వరరావు, పాట్నూరు అప్పారావు పాల్గొన్నారు.

## వడ్డాదిలో బోరు నిర్మాణానికి భూమిపూజ

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** మండలంలోని మేజర్ పంచాయితీ వడ్డాది పల్లె వీధిలో మోద కొండమ్మ తల్లి ఆలయం వద్ద వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి, లక్ష రూపాయలు తో ఎంపీటీసీ నిధులు నుండి మంచినీటి బోరు నిర్మాణానికి భూమిపూజ చేశారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి చేతుల మీదుగా గంగమ్మ పూజ రిగ్గును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దేవాలయం వద్దకు వచ్చే భక్తులకు నీటిలో సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. దేవాలయంలోకి వెళ్లే ముందు కాళ్లు కడిగి లోపలికి వెళ్తుంటారు కానీ అక్కడ బోరు నిర్మాణం లేక భక్తులు పడుతున్న ఇబ్బందులు ను వైస్ ఎంపీపీ గమనించి ఎంపీపీ గ్రాంట్ నుండి బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు, వార్డ్ మెంబర్లు, గుమ్మిడి ప్రసాద్,



వెలుగులు అయ్యన్న దొర, ఎంపీటీసీ సభ్యుడు కోరుకొండ రమణ, నాయకులు సయ్యపురెడ్డి కొండబాబు, ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్, దేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి జాతర ఈనెల 28 తేదీన ప్రారంభమై నెలరోజులపాటు జరుగుతుందని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పగడ్బందీగా చేసినట్టు దేవస్థానం ఉత్సవం కమిటీ చైర్మన్ పీలా నాగ శీను, డిప్యూటీ కమిషనర్ నూకాంబిక అమ్మవారి ఉత్సవ ముఖ్య ప్రత్యేక అధికారి కే శోభారాణి, ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంపలి రాంబాబు తెలిపారు. బుధవారం స్థానిక నూకాంబికా ఆలయం వద్ద ఉన్న వీ కన్వెన్షన్ లో ఏర్పాటు అయిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటికే అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశామని అమ్మవారు ఉత్సవాలు జయప్రదం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరామన్నారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పండగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండ బారిన పడకుండా ఆలయావరణంలో విస్తారంగా విశాలంగా చలువ పందిళ్లు , షామియానాలు ఏర్పాటు చేశామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎన్సీసీ స్కౌట్ స్వచ్ఛంద సంస్థల ద్వారా భక్తుల దాహార్తి తీర్చేందుకు మంచినీరు మజ్జిగ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేశ ఖండన చేసుకునే పిల్లలకు వేడి నీళ్ళ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నపిల్లలకు పాలు ఇచ్చే తల్లులకు ఫీడింగ్ రూమ్స్ మూడు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పిల్లలు వృద్దులు కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యూ లైన్లో ఉన్న పిల్లలకు ఫైవ్ ఎంఎల్ పాలు ఐదు రూపాయలు చిన్న బిస్కెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అగ్నిప్రమాదం సంభవించకుండా అగ్నిమాపక సిబ్బంది ఆలయం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే పిల్లలకు బాలింతలకు వృద్ధులకు దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయం ప్రవేశ ద్వారం వద్ద పిఆర్వోను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయ ప్రాంగణము ఆలయానికి వచ్చే రహదారులను విద్యుత్ అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆలయం వద్ద మూడు చెప్పులు స్టాండ్లు మగవారికి ఆదివారం వేరువేరుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే బాత్రూమ్స్ టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. జాతర జరుగు నెలరోజుల పాటు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో, దేవస్థానం ప్రాంగణంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం జిల్లాలోని ఇతర జిల్లాల్లోనూ ఆర్టిసి బస్ డిపో ద్వారా ప్రత్యేక బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో వన్ వే ట్రాఫిక్ అమలు చేస్తామన్నారు. విద్యుత్ శాఖ భక్తులకు విద్యుత్ కొరత లేకుండా మంచినీరు ఇస్తారు ఇబ్బందులు పడకుండా నిత్యం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. పోలీస్ శాఖ ఆలయం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అమ్మవారి పండగ రాష్ట్ర పండుగగా జరుపుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో అమ్మవారికి పసుపు కుంకుమ పట్టు వస్త్రాలు ఈనెల 29న అమ్మవారి ఉత్సవం సందర్భంగా సమర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీడి పిక్కలు జీసీసీ ద్వారా కొనుగోలు చేయాలి

### దళారుల చేతుల్లో గిరిజనులు మోసపోకుండా చూడాలి



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):–** జీడిపిక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని దళారుల చేతుల్లో మోసపోకుండా చూడాలని గిరిజన సంఘం నేత షరుమూర్తి సూరిబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేఖరులు తో మాట్లాడుతూ.. మండలంలో జీడిమామిడి ఐదువేల ఎకరాలు పైబడి గిరిజనులకు ఉన్నాయని సంవత్సరం అంతా కష్టపడి గిరిజనులు జీడి చెట్లకు సంరక్షణ చేస్తూ పంట వచ్చే సమయంలో దళారులు కుమ్మక్కై మార్కెట్ ధర కన్నా తక్కువకు జీడిపిక్కలు కొనుగోలు చేయడమే కాకుండా , తూనికలలో కూడా మోసం చేస్తూ దళారులు గిరిజనులకు మోసం చేస్తున్నారన్నారు. ప్రస్తుత మార్కెట్లో బస్తా జీడిపిక్కలు 10000 ఉండగా ప్రభుత్వం ద్వారా జీడిపెక్కల గిరిజనుల దగ్గర కొనుగోలు చేస్తే, గిరిజనులకు మేలు చేసినట్టు అవుతుందని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## నాడు పోరాటమే నేడు ప్రభుత్వం స్పందన



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):–** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఫలితంగా.దాబు గూడ గ్రామంలో మంచినీరు అందుబాటులో తీసుకొచ్చిన పంచాయతీ ప్రజాప్రతినిధులు అధికారులు సిపిఎం పార్టీకి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్న గ్రామ ప్రజలు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం మాదల గ్రామపంచాయతీ దాబుగుడ గ్రామంలో సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగా సుమారు 50 కుటుంబాలు 350 పై జనాభా కలిగిన గ్రామంలో భారత స్వాతంత్ర్య దినం నుండి నేటి వరకు మంచినీరు సమస్యపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పందించని ప్రజా ప్రతినిధుల ఎన్నో తరాల నుండి ఊటగడ్డపై ఆధారపడి జీవనైపుణ్యం కొనసాగుతున్న ఆదివాసులు అనేక జబ్బు జలుబు జ్వరాలకు పాల్పడుతూ కలుషితమైన వంటి నీరు త్రాగడం జ్వరంటి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా రోజు ఎన్నో ఉన్నాయి సిపిఎం ఈ ప్రాంతం మీద దృష్టి పెట్టి నిరంతరం పోరాటాలు చేయడం జరిగింది. మాదల పంచాయతీ సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్ వార్డ్ నెంబర్. సింహాద్రి, మాజీ వార్డ్ మెంబర్ సిరిగాం సొన్ను, పెషా అధ్యక్షులు గురుమూర్తి, రాము భగత్ రామ్,రామ్ చందర్, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడుపై కుటుంబం వివక్షత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** పలాస దగ్గర జాడుపల్లె కు చెందిన దివ్యాంగుని పేరు కొండార రవి, తండ్రి పేరు సుభాష్ఇతను పుట్టుకతో దివ్యాంగుడు, రెండు చేతులు సరిగ్గా పనిచేయవు, మాట కూడా సరిగ్గా రాదు. దివ్యాంగుడని కుటుంబ సభ్యులు సరిగ్గా పట్టించుకోకపోవడంతో 2 నెలల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చేసాడు. ఏయూటీడి డే ఫీల్డ్ విజిట్స్ లో ఇతని గమనించి వివరాలు అడిగిన సరిగ్గా చెప్పలేకపోయాడు. ఏయూటీడి భీంనగర్ షెల్టర్ హెూం కేర్ టేకర్ అతని గుర్తింపు కార్డు చూసి వివరాలు తెలుసుకొని తాత్కాలికంగా ఏయూటీడి %ఢ% జీవియంసి భీంనగర్ షెల్టర్ లో ఆశ్రయం కల్పించడం జరిగింది అని ఏ యు టీ డి సిబ్బంది తెలిపారు.

## గుడ్లపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్య

### అంటురోగాలు ప్రబలే అవకాశం



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):–** గుడ్లపల్లె గ్రామంలో వీధి కాలువలు డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అంట రోగాల ప్రజల అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు సమస్య పరిష్కరించాలని పంచాయత్ అధికారులను కోరుతున్నారు.

# ఆర్ఐటిఐ కాలేజీ నందు జాబ్ మేళా



అరకులోయ, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ (ఎ.పి.ఎస్.ఎస్.డి.సి.) మరియు గవర్నమెంట్ రితి కాలేజీ, నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క జాబ్ మేళా కార్యక్రమంకి అతిధిలు డాక్టర్ పి. రోహిణి , ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర రావు , ట్రైనింగ్ ఆఫీసర్ కె. బొంజు బాబు వచ్చి యువత ఈ యొక్క గొప్ప అవకాశం సద్వినియోగ పరుచుకోవాలని యువతని ఉద్దేశించి మాట్లాడం జరిగింది. ఈ జాబ్ మేళా లో 3 కంపెనీలుపాల్గున్నాయి. ఈ జాబ్ మేళా లో 51 మంది హాజరు కాగా మంది 19 మంది కి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యబివృద్ధి అధికారి డాక్టర్ పి. రోహిణి గారు, ప్రభుత్వ రితి కాలేజ్ ప్రిన్సిపల్ డి. వెంకటేశ్వర రావు గారు,ట్రైనింగ్ ఆఫీసర్ కె. బొంజు బాబు గారు, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి. జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ గంగాజి, కోఆర్డినేటర్ కె. మధు. జిల్లా నైపుణ్యవృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య నెల జాతర ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ఆలయం పరిసరాలలో భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆలయం ఆవరణలో దివిస్ ల్యాబ్స్ వారు ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా కేంద్రాలను ప్రారంభించారు. అమ్మవారి దర్శనం నిమిత్తం వచ్చిన మహిళా భక్తులతో ఎమ్మెల్యే మంచినీటి సరఫరా కేంద్రానికి రిబ్బన్ కటింగ్ చేయించారు. అనంతరం అమ్మవారి మాలదారణ భక్తులు ఆధ్వర్యంలో జరిగిన భారీ ఘటాలు ఊరేగింపుని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ఆలయం పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ,ఆలయం స్పెషల్ ఆఫీసర్ శోభారాణి , పోలీస్ అధికారులు, జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో అస్వస్థతకు గురైన రోలంగి వాసి

## వైద్య సేవలు అందించిన ఆసుపత్రి సూపరిండెండెంట్ ఇందిరా ప్రియాంక



చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- పాముకాటుతో వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ఎర్ర బొమ్మల పంచాయతీ రోలంగి గ్రామానికి చెందిన బేరా రమణబాబు (28) మిరియాలు కోస్తుండగా విష సర్పం (పాము) కాటేసింది. వెంటనే అప్రమత్తమైన రమణబాబు రక్తప్రసరణ నిలిచిపోయేలా కట్టుకట్టుకుని కుటుంబ సభ్యుల సహాయంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి రావడంతో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక ప్రథమ చికిత్స అందించారు. రక్తపోటు అధికంగా ఉండడంతో అబ్జర్వేషన్ లో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణ ప్రమాదం ఏమీ లేదని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా.నాయకుడు కదుళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్టార్టర్ బోర్డు ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎలిపే సుధారాణి



తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- కొవ్వూరు నియోజకవర్గం , తాళ్లపూడి మండలం, అన్నదేవర పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్త కాలనీ (లే అవుట్) నందు కొంతమంది నివాసం ఉంటున్నారని , ప్రజల నీటి అవసరాల నిమిత్తం కొత్తగా వేసిన బోర్ కు స్టార్టర్ బోర్డు సర్పంచ్ ఎలిపే సుధారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారని అన్నదేవరపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి సి.హెచ్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో అన్నదేవరపేట గ్రామ సర్పంచ్ ఎలిపే. సుధారాణి, కార్యదర్శి డి సి ఎస్ శ్రీనివాస్, సి.హెచ్. చిన రామారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యకారిణి అపర్ణకు నారీశక్తి పురస్కారం

## వచ్చేనెల 27న ప్రముఖ సినీ నటి మయూరి సుధాచంద్రన్ చేతుల మీదుగా న్యూ ఢిల్లీలో అవార్డు స్వీకరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జీవీఎంసీ,7వ వార్డు పిలకవానిపాలెంకు చెందిన నాగోతి నర్సింగరావు మనవరాలు, కూచిపూడి నృత్యకారిణి ఎస్.ఎస్.వి' అపర్ణ నారీశక్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు ఆమెకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. అపర్ణ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 500కు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి, పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. ఇటీవల బెంగుళూరులో సౌత్ ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డు పొందారు. ఈమేరకు న్యూఢిల్లీకి చెందిన దూస్రా దశక్ ఫౌండేషన్ నారీ శక్తి అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును దేశంలో పలు రంగాల్లో అగ్రగామిగా ఉన్న మహిళలకు అందిస్తారు. వచ్చేనెల 27 న ప్రముఖ సినీ నటి మయూరి సుధాచంద్రన్ చేతుల మీదుగా న్యూఢిల్లీలో అవార్డు అందుకోనున్నట్టు అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా 104 ఏరియాలో ఆమె చదివే నేవీ స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు నృత్యకారిణి అపర్ణను అభినందించారు..

ఇదిలా ఉండగా కూచిపూడి నృత్యకారిణి ఎస్ఎస్.వి' అపర్ణ గతంలో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు..లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డు, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సౌత్ ఇండియా ఆర్ట్ అండ్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో సైతం తన పేరు నమోదు చేసుకుంది.

అలాగే నాట్య కుసుమల ప్రతిభా పురస్కారం, స్వామి వివేకానంద కళా పురస్కారం, గరుడ కీర్తి పురస్కారం, నృత్య ప్రతిభా పురస్కారం, ఉగాది నృత్య ప్రభాపురస్కారం వంటి అనేక అవార్డులు అందుకుంది. వీటితో పాటు శివనంది, నాట్య కిన్నెర, నాట్య సాదక్, కీర్తి కిరణం, నాట్య కౌముది, భారత కళా తిలక్, నాట్య త్రిపుర, ఇందిరా ప్రియదర్శిని, నాట్య మయూరి, నాట్య కళా మయూరి, టాలెంట్ ఐకాన్, నాట్య శిరోమణి, శ్రీనాదంగి, నృత్య విపంచి అవార్డులు అందుకుంది. రామ్ చరణ్ ట్రోఫీ, స్పెషల్ జ్యూరీ అవార్డు, మిలాన్-2023, 2024లలో ప్రతిభ చాటుకుంది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శత జయింతి ఉత్సవాలలో పద్మశ్రీ చిరంజీవి చేతులు మీదుగా ప్రత్యేక సత్కారం అందుకుంది.

# సంప్రదాయ భారతీయ క్యాలెండర్‌తో నూతన సంవత్సరాన్ని శుభప్రదంగా ఆరంభించండి

## భగవద్గీత కేంద్రంగా 18 నెలల క్యాలెండర్ సైకిల్ పూర్ అగరబత్తి ఎండీ అర్జున్ గంగ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- సంప్రదాయ భారతీయ క్యాలెండర్‌తో నూతన సంవత్సరాన్ని శభప్రదంగా ఆరంభించడానికి భగవద్గీత కేంద్రంగా విశిష్టమైన 18 నెలల క్యాలెండర్ రూపొందించామని సైకిల్ పూర్ అగరబత్తి ఎండీ అర్జున్ గంగ తెలిపారు. ఈ అద్భుతమైన క్యాలెండర్ ద్వారా భగవద్గీతలోని జ్ఞానాన్ని ఆధునిక తరాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. రోజువారీ జీవిత సమస్యలకు స్పష్టత, వివేకాన్ని అందించేందుకు లక్ష్యంగా రూపొందించామని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాలెండర్‌లో 18 అద్భుతమైన శ్రీకృష్ణుని చిత్రాలు కలవన్నారు. ఇవి తంజావూరు, మైసూరు, మధుబని, ఫడ్, పట్టచిత్ర, రాజస్థాని సూక్ష్మ చిత్ర శైలులు సహా 13 భారతీయ సంప్రదాయ చిత్రకళా శైలులను ఉపయోగించి వేయబడినవన్నారు. ఈ క్యాలెండర్ 'అంధకారంలో ప్రకాశించే' ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. దీని వల్ల భక్తులు పగలు, రాత్రి కృష్ణుని దర్శించుకునే అవకాశం పొందుతారన్నారు.

భగవద్గీత శాశ్వతమైన బోధనలు జెన్ జెడ్, జెన్ ఆల్ఫాతో పాటు ఈ రోజున జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్జునుని కాలం (5000 సంవత్సరాల క్రితం) ఎంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయో? అంతే ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. భవిష్యత్తులోనూ అవి మారవన్నారు. అయితే, ఆధునిక జీవనశైలిలో మన జీవితాల్లో భగవద్గీత లోతులను అధ్యయనం చేయడానికి సమయం కేటాయించడం సవాలుగా మారిందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా 18 అధ్యాయాల సారాన్ని 18 సరళమైన వాక్యాలలో దైనందిన జీవితానికి ప్రయోజనకరమైన మార్గదర్శకత్వాన్ని అందించామని తెలిపారు. శ్రీకృష్ణుని 18 అద్భుత చిత్రాలు నిత్య అందం, భక్తి, ప్రేరణకు మూలాధారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మన జీవితాల్లో వేగాన్ని తగ్గిస్తూ, భగవద్గీత పవిత్రత మన గుండెల్లో నింపగలుగుతుందనే విశ్వాసంతో ఈ ప్రత్యేక క్యాలెండర్‌ను అందించామన్నారు.

ఈ భగవద్గీత క్యాలెండర్ కేవలం క్యాలెండర్ మాత్రమే కాదని, జీవించడానికి ఒక మార్గదర్శిని అన్నారు. భక్తుల కోసం దైనందిన ఆధ్యాత్మిక ప్రేరణకు cycle.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# నిర్మలగిరి.. జన కడలి

దేవరపల్లి, (విశాఖ సమాచారమ్):- నాలుగు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల ముగింపు సందర్భంగా గౌరీపట్నంలోని నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రం జనసంద్రమే అయ్యింది. పుణ్యక్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు, ఫాదర్లు, పాస్టర్లు సాయంత్రం 6 నుంచి రాత్రి 2 గంటల వరకూ ప్రార్థనలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. పుణ్యక్షేత్రంలో క్రీస్తు నామం ప్రతిధ్వనించింది. పీఠాధిపతులు నిర్వహించిన దివ్యబలి పూజ సమర్పణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని ఆశీస్సులు పొందారు.

**అద్భుతాలకు నిలయం**

అనేక అద్భుతాలకు నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రం నిలయమని ఏలూరు పీఠాధిపతి, విశాఖ అగ్రపీఠం అపోస్తోలిక పాలనాధికారి మోస్ట్ రెవరెండ్ జయరావు పొలిమెర అన్నారు. మేరీమాత మహోత్సవాల సందర్భంగా పుణ్యక్షేత్రంలో జయరావు పొలిమెర, ఖమ్మం పీఠాధిపతి సగిలి ప్రకాష్, నెల్లూరు పీఠాధిపతి పిల్లి ఆంథోనీదాస్, పుణ్యక్షేత్రం డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ ఎస్.జాన్‌పీటర్‌లు మంగళవారం రాత్రి సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. ఈ సందర్భంగా అగ్ర పీఠాధిపతి జయరావు పొలిమెర మాట్లాడుతూ, అఖండ దేవాలయాన్ని నిర్మించుకుని 25 వసంతాలైందని అన్నారు. మన దేశం, ఉభయ తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని నిర్మలగిరి మేరీమాత కొండ వద్ద ప్రార్థిస్తున్నామని ఆయన తెలిపారు. ఏలూరు కథోలిక పీఠం పరిధిలోని గౌరీపట్నంలో మరియతల్లి.. నిర్మలగిరి మేరీమాతగా భక్తుల పూజలందుకుంటోందని చెప్పారు. బాధలతో ఉన్న అనేక మంది ఆ తల్లి చెంతకు చేరి ప్రార్థించగా, ఎన్నో అద్భుతాలు జరుగుతున్నాయని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కారా?నాల్లో పని చేస్తున్న కార్మికులకు మంచి వేతనాలు లభించాలని ప్రార్థించామన్నారు. ఖమ్మం పీఠాధిపతి సగిలి ప్రకాష్ మాట్లాడుతూ, నిర్మలగిరి పుణ్యక్షేత్రం ప్రజలందరి కోసం వెలసిన పుణ్యభూమి అని అన్నారు. సమైక్యతా స్థలంగా అలరారుతోందన్నారు. దైవానుభూతికి పుణ్యక్షేత్రం తార్కాణంగా, స్వర్గధామంగా ఉందని చెప్పారు. నెల్లూరు పీఠాధిపతి పిల్లి ఆంథోనీదాస్ మాట్లాడుతూ, రక్షణ చరిత్రలో మరియమాత ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు వికార్ జనరల్ ఫాదర్ పి.బాల, జి.మోజెస్, దిరిసిన ఆరోన్, పలువురు గురువులు, కన్యలు, భక్తులు పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పీఠాల నుంచి పుణ్యక్షేత్రం మహోత్సవాలకు వచ్చిన పీఠాధిపతులు, గురువులకు పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎస్.జాన్‌పీటర్ ఘన స్వాగతం పలికారు. మరియతల్లి స్వరూపం వద్ద పీఠాధిపతులు ప్రార్థన చేశారు. అనంతరం కొండపై నిర్మించిన 30 అడుగుల పునీత ఆంథోనీ స్వరూపాన్ని జయరావు పొలిమెర ఆవిష్కరించారు. వివిధ విచారణల నుంచి వచ్చిన బైబిల్ జ్యోతులను పీఠాధిపతులు స్వీకరించారు.

**ఘనంగా జూబ్లీ వేడుకలు**

పుణ్యక్షేత్రంలోని అఖండ దేవాలయం నిర్మించి, 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టీడీపీ శ్రేణుల సమస్యలను పరిష్కరిస్తాం

## అనకాపల్లి పట్టణం, టీడీపీ కార్యాలయం లో టీడీపీ కార్యకర్తల గ్రీవెన్స్ ఏర్పాటు.. టీడీపీ శ్రేణుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పీలా గోవింద



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణం, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలపై గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు తమ సమస్యలను వారికి తెలియజేయగా, ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇకపై ప్రతి బుధవారం కార్యాలయంలో టీడీపీ కార్యకర్తల గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. జోగి నాయుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా నూకాంబికా జాతరకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను ఆహ్వానించిన కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతరకు రావాలని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజు లను మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానం అందజేశారు.

# మోదకొండమ్మను దర్శించుకున్న జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మాడుగుల మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు. అల్లూరి సీతారామ జిల్లా ఫెడరేషన్ సర్వసభ్య సమావేశానికి వెళుతున్న ఆయనను ఏపిడబ్ల్యూజేఎఫ్ మాడుగుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిసి అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు చేతుల మీదుగా అమ్మవారి చిత్రపటాలు అందజేసి అమ్మవారి కండువాలతో సన్మానం చేయించడం జరిగింది. అలాగే మాడుగుల ప్రెస్ క్లబ్ తరపున అనకాపల్లి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏర్పడిన నూతన జిల్లా కార్యవర్గంలో మాడుగులకు చెందిన కొండ్రు జాన్ బనియన్ కు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కొండబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్, ఏ పి బి జె ఏ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు మాకిరెడ్డి వెంకటరమణ, ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ త్రిమూర్తులు, నాగు తో పాటు మాడుగుల నియోజవర్గ ఫెడరేషన్ ప్రతినిధులు ఎం రాజా బాబు, ఎం. శ్రీనివాస్ మూర్తి, దాసరి అచ్యుతరావు, ఎం సతీష్, ఎస్.కె. మస్తాన్, మణికంఠ, ఆర్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సభ్యురాలికి పరాభవం

## వైకాపా సభ్యురాలు కాబట్టే వివక్ష చూపారంటున్న వైకాపా రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి

చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- పార్లమెంటు ప్రాంగణంలోనే ఎన్డీఏ కూటమి ప్రోటోకాల్ ఉల్లంఘించిందంటే, ఇతర చోట్ల కూడా అదే పందాను అవలంబిస్తుందని తాము నమ్ముతున్నామని పాడేరు మాజీ శాసనసభ్యులు, వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అరకు కాఫీని న్యూఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసిన సందర్భంలో కేంద్ర మంత్రులు, కేంద్రంలోని ఎన్డీఏ కూటమి నాయకుల చేతుల మీదుగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ లతో కలసి పార్లమెంట్ లో కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమే అయినప్పటికీ అరకు కాఫీ ని పార్లమెంట్ వేదికగా స్టాల్ ఏర్పాటు చేసే కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజారాణిని ఆహ్వానించకపోవడం అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రోటోకాల్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. మన్య ప్రాంతంలో గిరిజనులు సాగుచేస్తున్నటువంటి కాఫీ ఉత్పత్తికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కాఫీ పంటను పార్లమెంట్లో స్టాల్స్ ఏర్పాటు చేయడాన్ని గిరిజన ప్రాంత నాయకులుగా తాము స్వాగతిస్తున్నాం అన్నారు. కాని అరకు పార్లమెంట్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ గుమ్మ తనుజా రాణిని ఆ కార్యక్రమానికి ఆహ్వానించక పోవడం కూటమి ప్రభుత్వ ప్రోటోకాల్ ఉల్లంఘన కు నిదర్శనం అన్నారు. దీనిని గిరిజన ప్రాంత నాయకులుగా మేము ఖండిస్తున్నామన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గిరిజన మహిళా ఎంపీ గుమ్మా తనుజా రాణికి ఆహ్వానం లేకపోవడాన్ని వైకాపా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ రోజు పార్లమెంట్ ప్రాంగణంలోనే ప్రోటోకాల్ ను పాటించకుండా స్థానికంగా ఉన్న గిరిజన మహిళ ఎంపీని




అగౌరవపరచడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి జరిగిన ఇటువంటి అవమానకర సంఘటన మరి ఎవ్వరికి పునరావృతం కాకూడదని వైకాపా డిమాండ్ చేస్తుందన్నారు. పార్టీలు ఏవైనా ఒక పార్టీనీ రిప్రెజెంట్ చేస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన ఎంపీ గా ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గుమ్మ తనుజరాణి ని పార్లమెంట్ పరిధిలో ఎంతో ప్రసిద్ధి చెందిన అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభిస్తున్న సందర్భంలో అరకు ఎంపీని ఆహ్వానించాలన్న కనీస ఆలోచన ఎన్డీఏ ప్రభుత్వాలకు లేకపోవడం దురదృష్టకరం అన్నారు. దీనిని వైకాపా నాయకులతోపాటు ఇతర పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, మేధావులు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం వైకాపాలో ఎన్నోకోబడిన ఒక ఎంపీగా ఉన్నప్పటికీ, గిరిజన మహిళ అనే చులకన బావన తోనే ఎంపీని ఆ కార్యక్రమానికి ఆహ్వానించలేదని తాము నమ్ముతున్నామన్నారు. దీనిని గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని, అదే విధంగా తాను సైతం సాటి గిరిజన మహిళా నాయకురాలిగా ఖండిస్తున్నానన్నారు. ఈ విషయంపై దేశ ప్రధాని, కేంద్రమంత్రులు, మేధావులు ఆలోచన చేయాలని, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆమె కోరారు.

# క్రీడా సమాచారమ్

# ఇదేం కెప్టెన్సీ గిల్..

## ఏమీ పట్టనట్టే ఉన్నావు ఎందుకు?: సెహ్వాగ్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌ను గుజరాత్ టైటాన్స్ పరాజయంతో ప్రారంభించింది. తమ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడి పదకొండు పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఫలితంగా పంజాబ్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ తొలి విజయం అందుకోగా.. గుజరాత్ సారథిగా శుబ్‌మన్ గిల్ కు మరోసారి చేదు అనుభవమే ఎదురైంది.

శ్రేయస్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా తనదైన ముద్ర వేయగా.. గిల్ మాత్రం రెండు పాత్రల్లోనూ తేలిపోయాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ గిల్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో గిల్ కెప్టెన్సీ తప్పిదాలే ఓటమికి పరోక్ష కారణాలంటూ విమర్శించాడు.

**పవర్ ప్లేలో బౌలర్ల మార్పులు**

ముఖ్యంగా బౌలర్ల సేవలను వినియోగించుకోవడంలో గుజరాత్ సారథి విఫలమయ్యాడని వీరూ భాయ్ అభిప్రాయపడ్డాడు. "ఈ మ్యాచ్‌లో శుబ్‌మన్ గిల్ కెప్టెన్సీ అతడి స్థాయికి తగినట్టుగా లేదు. అసలు తను మైదానంలో చురుగ్గా ఉన్నట్లే కనిపించలేదు. సిరాజ్ బాగానే బౌలింగ్ చేస్తున్నాడులే అనుకునే సరికి.. అర్షద్ ఖాన్‌ను తీసుకువచ్చాడు.

**ఏమీ పట్టనట్టే ఉన్నావు ఎందుకు?**

అతడేమో పవర్ ప్లేలోనే ఏకంగా 21 పరుగులు ఇచ్చాడనుకుంటా! అదే పంజాబ్‌కు మొమెంటమ్‌ను ఇచ్చింది. ఒకవేళ సిరాజ్ గనుక కొత్త బంతితో రాణిస్తే.. అతడిని డెత్ ఓవర్ల వరకు వేచి ఉంచాల్సిన పనిలేదు. నిజం చెప్పాలంటే ఆఖర్లోనూ సిరాజ్ బౌలింగ్‌లో పంజాబ్ బ్యాటర్లు భారీగానే పరుగులు పిండుకున్నారు" అని వీరేంద్ర సెహ్వాగ్ క్రిక్‌బజ్ షోలో పేర్కొన్నాడు.

కెప్టెన్‌గా పరిస్థితులకు తగ్గట్లు మార్పులు చేయాలని.. కానీ శుబ్‌మన్ గిల్ మాత్రం తనకేమీ పట్టదన్నట్లుగా ఉండిపోయాడని సెహ్వాగ్ ఈ సందర్భంగా విమర్శించాడు. ఓ బౌలర్ మెరుగ్గా రాణిస్తున్న వేళ.. అతడిని తప్పించి మరొకరిని తీసుకురావడం సరికాదని పేర్కొన్నాడు. గిల్ ఇకనైనా తన ప్రణాళికలు, వ్యూహాల అమలులలో పరిస్థితికి తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకోవాలని.. లేదంటే ముున్ముందు గుజరాత్‌కు కష్టాలు తప్పవని పేర్కొన్నాడు.

**సిరాజ్ ధారాళంగా**

కాగా గుజరాత్ టైటాన్స్ తమ సొంతమైదానం అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం మ్యాచ్ ఆడింది. నరేంద్ర మోదీ స్టేడియంలో టాస్ గెలిచిన టైటాన్స్.. పంజాబ్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఈ క్రమంలో టైటాన్స్ బౌలింగ్ ఎటాక్ ఆరంభించిన టీమిండియా పేసర్ సిరాజ్.. తొలి ఓవర్లో కేవలం ఎనిమిది పరుగులే ఇచ్చాడు.

మరుసటి ఓవర్లో సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడను గిల్ బరిలోకి దించగా.. అతడు 8 పరుగులు మాత్రమే ఇచ్చుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ సిరాజ్ రంగంలోకి దిగి.. 12 పరుగులు ఇచ్చాడు. ఆ తర్వాత రబడ ఓవర్లో తొలి వికెట్ దక్కించుకుంది టైటాన్స్.

అయితే, వీరిద్దరిని పక్కనపెట్టిన గిల్.. ఐదో ఓవర్లో అర్షద్ ఖాన్‌ను తీసుకురాగా.. అతడు ఏకంగా 21 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక మళ్లీ పదిహేనో ఓవర్ దాకా గిల్ సిరాజ్ చేతికి బంతినివ్వలేదు. మళ్లీ ఆఖరి ఓవర్లో సిరాజ్‌ను రంగంలోకి దించగా.. ఈసారి ఏకంగా 23 పరుగులు ఇచ్చేశాడు. మొత్తంగా నాలుగు ఓవర్ల కోటాలో 54 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

**శ్రేయస్ ధనాధన్**

ఈ నేపథ్యంలో సెహ్వాగ్ గిల్ కెప్టెన్సీ తీరుపై పైవిధంగా స్పందించాడు. ఇదిలా ఉంటే.. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. అరంగేట్ర ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(23 బంతుల్లో 47) మెరుపులు మెరిపించగా.. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ శ్రేయస్ 42 బంతుల్లో 97 పరుగులతో అజేయంగా నిలిచాడు.

ఇక మార్కస్ స్టొయినిస్ (15 బంతుల్లో 20) ఫర్వాలేదనిపించగా.. ఆఖర్లో శశాంక్ సింగ్ మెరుపులు(16 బంతుల్లోనే 44 నాటౌట్) మెరిపించాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో పంజాబ్ కేవలం ఐదు వికెట్లు నష్టపోయి 243 పరుగులు నమోదు చేసింది. లక్ష్య ఛేదనను ఘనంగా ఆరంభించిన గుజరాత్.. ఆఖరి వరకు పోరాడి ఓడిపోయింది.

టైటాన్స్ బ్యాటర్లలో ఓపెనర్ సాయి సుదర్శన్ (41 బంతుల్లో 74), జోస్ బట్లర్ (33 బంతుల్లో 54) అర్ధ శతకాలతో రాణించగా.. శుబ్‌మన్ గిల్(14 బంతుల్లో 33), షెర్ఫానే రూథర్‌ఫర్డ్(28 బంతుల్లో 46) వేగంగా ఆడే క్రమంలో వికెట్లు కోల్పోయారు. ఈ నేపథ్యంలో 232 పరుగులకే పరిమితమైన టైటాన్స్‌కు ఓటమి తప్పలేదు.

# ఇదేం కామెంట్రీ అన్న ఫ్యాన్..

## మెరుగు పర్చుకుంటామన్న హర్భజన్



**ఇంటర్నెట్ డెస్క్:** హిందీ క్రికెట్ కామెంట్రీ నాసిరకంగా ఉంటోందని ఓ ఫ్యాన్ చేసిన ఫిర్యాదుపై భజ్జీ స్పందించాడు. హిందీ కామెంట్రీని తాము మెరుగుపర్చుకొంటామని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ హామీ ఇచ్చాడు. ఓ ఫ్యాన్ సోషల్ మీడియాలో చేసిన విమర్శనాత్మక పోస్టుకు భజ్జీ ఈవిధంగా స్పందించాడు.

ఐపీఎల్, ఇతర క్రికెట్ టోర్నీల సందర్భంగా బ్రాడ్‌కాస్టర్లు పలు భాషల్లో కామెంట్రీని అందుబాటులోకి తీసుకొచ్చారు. కొన్ని సందర్భాల్లో ఫ్యాన్స్‌కు ఇవి అంతగా నచ్చడం లేదు. ముఖ్యంగా హిందీ కామెంట్రీపై తన అసంతృప్తిని ఓ ఫ్యాన్ వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. 'యో యో ఫన్నీ సింగ్ ' పేరుతో ఉన్న ఎక్స్ ఖతా పోస్టు చేసింది. ఇందులో ఓ ఫ్యాన్ మాట్లాడుతూ "మన క్రికెట్ బ్రాడ్‌కాస్టర్లకు చేతులు జోడించి ఇదే నా విజ్ఞప్తి. దయచేసి హిందీ కామెంట్రీని మెరుగుపర్చండి. మ్యాచ్ చూడటం చాలా కష్టమైపోతోంది. మా చిన్నప్పుడు మణీందర్ సింగ్, అరుణ్‌లాల్, సుశీల్ దోషీ సమయంలో మ్యాచ్ నుంచి నేర్చుకొనే అవకాశాలు లభించేవి. వారు టెక్నికల్ అంశాలను చెప్పేవారు. ఫీల్డర్ల మోహరింపు ఆధారంగా బౌలర్ ఏ బంతి వేసేవాడో అంచనా వేసి వ్యూహాలను చెప్పేవారు. కానీ, ఈ రోజుల్లో హిందీ కామెంట్రీ వింటే నేర్చుకోవడానికి ఏమీ దొరకదు. కవితలు, గతంలో సంఘటనలు చెబుతారంతే. ఇటీవల మా అమ్మతో కలిసి నేను మ్యాచ్ చూస్తుండగా.. 'గురూ' అంటూ ఓ ద్వందార్థ వ్యాఖ్యలు చేశారు. ఇదంతా ఏంటీ..?

ఇక ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో న్యూజిలాండ్-భారత్ ఆడే సమయంలో 'న్యూజిలాండ్ వద్ద టామ్ ఉంటే.. మన వద్ద జెర్రీ ఉంది. సర్ రవీంద్ర జడేజా" అని అన్నారు. అసలు ఇదంతా ఏంటీ..? నేను ఎవరినీ లక్ష్యంగా చేసుకోలేదు. ఈ వ్యాఖ్యతలు చాలామంది దేశం కోసం ఆడారు. మీరు మాకు క్రికెట్ నేర్పించకపోతే.. మరెవరు చెబుతారు..? మీకు ఒక్కటే విజ్ఞప్తి. హిందీలో కామెంట్రీ వినే యువతరానికి క్రికెట్ నేర్పించండి. మధ్యలో ఒక్కటిరెండు సార్లు కవితలు చెబితే బాగుంటుంది.

ప్రతి ఓవర్, ప్రతి బంతికీ వల్ల కావడం లేదు. హిందీ కామెంట్రీ ప్రమాణాలను మరింత మెరుగుపర్చండి.. ప్లీజ్" అని అభ్యర్థించాడు. ఈ పోస్టుకు మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రీపోస్టు చేశాడు. విలువైన సమాచారం ఇచ్చినందుకు సదరు ఫ్యాన్‌కు ధన్యవాదాలు తెలిపాడు. కచ్చితంగా ఈ సూచనలపై పని చేస్తామన్నాడు.

# శ్రేయస్ సెంచరీ మిస్..

## రవిశాస్త్రి వ్యాఖ్యలు కోహ్లీని ఉద్దేశించేనా?




**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్‌తో మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (97లి) సెంచరీ మిస్ అయింది. చివరి మూడు ఓవర్లలో కేవలం నాలుగు బంతులను మాత్రమే ఆడాడు. మరోవైపు శశాంక్ సింగ్ సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో తనకు స్ట్రైకింగ్ రాకపోయినా ఫర్వాలేదు వేగంగా ఆడాలని శ్రేయస్ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం శశాంక్ వెల్లడించాడు. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు శశాంక్ సమాధానం ఇచ్చాడు. ఈ సందర్భంగా మాజీ ప్రధాన కోచ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విరాట్ కోహ్లీని గుర్తు చేస్తున్నాయని నెట్టింట కామెంట్లు వస్తున్నాయి. రవిశాస్త్రి - శశాంక్‌ల మధ్య సంభాషణ ఇలా..

"నిజాయతీగా చెప్పాలంటే నేనాడిన తొలి బంతి నుంచి శ్రేయస్ నాకు ఒకటే మాట చెప్పాడు. 'శశాంక్, నువ్వు నా సెంచరీ గురించి ఆలోచించొద్దు. నీ తరహాలో షాట్లు కొట్టేసి ఇన్నింగ్స్‌ను ఫినిష్ చెయ్' అన్నాడు. అతడు అలా చెప్పడంతో వేగంగా ఆడేందుకు ప్రయత్నించా" అని శశాంక్ తెలిపాడు. అందుకు స్పందించిన రవిశాస్త్రి "అది సరైన నిర్ణయం. టీమ్ గేమ్‌లో ఇలానే ఉండాలి. వ్యక్తిగత మైలురాళ్ల కోసం ఆడకూడదు" అని వ్యాఖ్యానించాడు. ఇవే ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి.

**అప్పుడు కోహ్లీ అలా..**

2019 ఐపీఎల్‌లో కోల్‌కతాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా ఆర్సీబీ ఆటగాడు విరాట్ కోహ్లీ చివర్లో రెండో పరుగు కోసం ప్రయత్నించలేదు. స్ట్రైకింగ్ చేసిన మార్కస్ స్టొయినిస్ బంతిని కొట్టగా.. సింగిల్ మాత్రమే చాలని కోహ్లీ ఆపేశాడు. అప్పుడు మరొక్క బంతి మాత్రమే ఉంది. అప్పటికి కోహ్లీ 96 పరుగుల మీదున్నాడు. దీంతో తన సెంచరీ కోసమే రెండో పరుగు తీయలేదు. ఆఖరికి బౌండరీతో కోహ్లీ శతకం పూర్తి చేశాడు. అలాగే గత వన్డే ప్రపంచకప్‌లోనూ బంగ్లాదేశ్‌పై సెంచరీకే ప్రాధాన్యం ఇచ్చాడని అప్పట్లో వ్యాఖ్యలు వినిపించాయి. ఇప్పుడు శ్రేయస్ తన తొలి సెంచరీని త్యాగం చేశాడని.. కోహ్లీని ఉదహరిస్తూ సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.

# అయ్యర్ ఇప్పుడు అన్ని ఫార్మాట్ల ఆటగాడు : గంగూలీ




**ఇంటర్నెట్‌డెస్క్:** బీసీసీఐ ఆగ్రహానికి గురై జట్టుకు కొన్నాళ్లు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఆటతీరు గతేడాది అద్భుతంగా మెరుగుపడిందని గంగూలీ పొగడ్తల్లో ముంచెత్తాడు. నిన్న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ అద్భుతంగా ఆడి 97 పరుగులు సాధించి.. పంజాబ్ జట్టును విజయ పథంలో నడిపించాడు. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గత ఏడాది కాలంలో అద్భుతంగా ఆటను మెరుగుపర్చుకొన్న ఆటగాడు శ్రేయస్ అయ్యర్. అతడు అన్ని ఫార్మాట్లకు సిద్ధంగా ఉన్నాడు. కొన్ని ఇష్యూల తర్వాత అతడు ఆటను మెరుగుపర్చుకొన్న తీరు చాలా గొప్పగా ఉంది" అని పేర్కొన్నాడు.

**వచ్చే మ్యాచ్‌లో శతకం చేస్తాను : అయ్యర్**

గుజరాత్‌తో మ్యాచ్ సందర్భంగా అయ్యర్ శతకాన్ని త్రుటిలో కోల్పోయాడు. 97 పరుగుల వద్ద నాటౌట్‌గా నిలిచాడు. దీనిపై అతడు మ్యాచ్ అనంతరం స్పందిస్తూ.. వచ్చే మ్యాచ్‌లో శతకం సాధిస్తానని ఆత్మవిశ్వాసంగా చెప్పారు. "గుజరాత్ టైటాన్స్ ఎదుట భారీ స్కోర్ ఉంచాలనే లక్ష్యంతో ఆడాము. ఎందుకంటే జీటీ బ్యాటింగ్ లైనప్ చాలా బలంగా ఉంది. ఐపీఎల్‌లో చివరి వరకు ఏమైనా జరగొచ్చు. శశాంక్ సింగ్‌ను నేనే భారీ షాట్స్ ఆడమని చెప్పాను. నా శతకం గురించి పట్టించుకోలేదు. దానిని వచ్చే మ్యాచ్‌లో సాధిస్తాను" అని అయ్యర్ వెల్లడించాడు.

ఇక శశాంక్ దూకుడును కూడా అయ్యర్ అభినందించాడు. "గతేడాది నీ బ్యాటింగ్ శైలిని చూసి నేను స్ఫూర్తి పొందాను. నిజం చెప్పాలంటే.. అది నాకు గట్టి ఆత్మవిశ్వాసం ఇచ్చింది. నువ్వు మైదానంలోకి వచ్చిరాగానే.. మూడో బంతి నుంచే విరుచుకుపడిన తీరు.. నువ్వు సాధించిన 44 పరుగులు చాలా ప్రభావవంతమైనవి. భవిష్యత్తులో కూడా ఇదే ఆటతీరును కొనసాగిస్తావని ఆశిస్తున్నా" అని శశాంక్‌తో అన్నాడు.

2023 డిసెంబర్‌లో అయ్యర్ చివరి సారి అంతర్జాతీయ టీ20 ఆడాడు. ఆ మ్యాచ్‌లో అర్ధశతకం బాదాడు. ఆ తర్వాత పొట్టి ప్రపంచకప్ నుంచి దూరమయ్యాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు నాయకత్వం వహించాడు. ఆ తర్వాత అది కూడా రిటైన్ చేసుకోలేదు. కానీ, పంజాబ్ జట్టు ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర రూ.26.75 కోట్లు చెల్లించి అతడిని కొనుగోలు చేసింది.

# ప్రతి జీవిని కాపాడాల్సిన బాధ్యత మానవాళిదే

- పక్షులు, వన్య ప్రాణుల కోసం ఈ వేసవి కాలంలో నీరు పెట్టాలి
- పిచ్చుకల కోసం గూళ్ళు, ధాన్యం కంకుల కుచ్చులు ఏర్పాటు చేయండి
- సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ హ్రిషాబ్ దేవాంగన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ప్రతి జీవిని కాపాడాల్సిన బాధ్యత మానవాళిదే అని కేంద్ర పరిశ్రమల రక్షణ విభాగం (సిఐఎస్ ఎఫ్) డిప్యూటీ కమేండెంట్ హ్రిషాబ్ దేవాంగన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మల్కాపురం సిఐఎస్ఎఫ్ కార్యాలయంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నేతృత్వంలో పక్షులు, వన్యప్రాణులు కోసం నీరు, ఆహారం అందుబాటులో ఉంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పక్షులు, వన్య ప్రాణుల కోసం ఈ వేసవి కాలంలో నీరు పెట్టాలి, ధాన్యం, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రధానంగా పిచ్చుకల కోసం గూళ్ళు, ధాన్యం కంకుల కుచ్చులు ఏర్పాటు చేయండన్నారు. అలాగే భార్య, పిల్లలతో కలిసి పక్షుల కు నీరు, ఆహారం ఏర్పాటు చేయడం ద్వారా మన తర్వాత తరానికి అవగాహన కల్పించే అవకాశం ఉంటుంది అని అన్నారు.

అసిస్టెంట్ కమాండెంట్ అరవింద్ కుమార్ శర్మ మాట్లాడుతూ మహా నగరాలలో మియవాకీ వంటి చిట్టడవులు పెంచడం అవసరం అన్నారు. తమ ఆఫీసు పరిధి లో ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే తమ కార్యాలయంలో చాలా ఎక్కువ చెట్లు పెంచడం జరుగుతుంది అని వివరించారు.

సిఐఎస్ ఎఫ్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ సమస్త జీవులలో మనిషి ఒక భాగం మాత్రమే అన్నారు. అందుకే సమస్త జీవరాశినీ మనమే కాపాడుకోవాలి అని వివరించారు. ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మనుగడకు నష్టం కలుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ అధికారి సయ్యద్, సంరక్షిక సంస్థ అధ్యక్షురాలు షీలా జైన్ , గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం , మురళి తదితరులు మాట్లాడారు.



## సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** జిల్లాలో ప్రధాన సమస్యల పరిష్కారానికి రాజధాని అమరావతి వేదికగా జరుగుతున్న జిల్లా కలెక్టర్‌ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని తారకరామతీర్థ సాగరం, తోటపల్లి కుడికాల్వ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి వెంటనే చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌కు ఈమేరకు ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్‌ల సదస్సు రెండో రోజైన బుధవారం ఆయా జిల్లాల అభివృద్ధికి, వృద్ధిరేటు సాధించేందుకు తాము అనుసరించనున్న వార్షిక కార్యాచరణ ప్రణాళిక, జిల్లాలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారంపై ఆయా జిల్లాల కలెక్టర్‌లు ప్రజంటేషన్ చేసేందుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక, జిల్లాలో అభివృద్ధి సాధనకు పరిష్కరించాల్సిన ముఖ్య అంశాలపై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రజంటేషన్ ఇస్తూ ఆయా అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

జిల్లా అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్టు కీలకం కానుందని, దీనికి అవసరమైన నీటిసరఫరాను తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు నుంచే చేయాల్సి వుందని, వచ్చే జూన్ లో ఎయిర్‌పోర్టు సిద్ధమయ్యే నాటికి నీటి సరఫరా చేయాల్సి వున్నందున యీ సాగునీటి ప్రాజెక్టును అత్యవసరంగా పూర్తిచేయాల్సి వుందని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ప్రాజెక్టు పూర్తిచేయడం ద్వారా ఎయిర్ పోర్టుకు నీటి సరఫరాతోపాటు విజయనగరం పట్టణానికి తాగునీటి సరఫరాను మెరుగుపరచవచ్చని, జిల్లాలో మరో 16వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగునీటిని కూడా అందించడం సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసేందుకు నిధులు ఏమేరకు అవసరమవుతాయో అంచనాలు వేసి నివేదించాలని జలవనరుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని సి.ఎం. ఆదేశించారు.

దీనితోపాటు తోటపల్లి కుడికాల్వను కూడా పూర్తిచేయడం ద్వారా 23,119 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీటిని అందించవచ్చని తద్వారా జిల్లాలో తలసరి ఆదాయం పెరిగే అవకాశం వుందని కలెక్టర్ వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు రూ.105.63 కోట్లు అవసరమవుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

చింతపల్లి వద్ద ఫిష్ లాండింగ్ సెంటర్ నిర్మాణాన్ని ఏ పి మారిటైమ్ బోర్డు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని, తద్వారా మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని కలెక్టర్ వివరించారు. దీనిపై మాట్లాడి నిర్మాణంలో వున్న అవరోధాలను తొలగించే ప్రయత్నం చేయాలని మత్స్యశాఖ ఉన్నతాధికారులను సి.ఎం. ఆదేశించారు.

జిల్లాలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటులో భాగంగా నీటిసరఫరా, ఎప్రోచ్ రోడ్డు, విద్యుత్ సరఫరా, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చర్యలు చేపట్టాల్సి వుందని, ఇందుకు అవసరమైన నిధులు రూ.29.15 కోట్లను విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోరారు. దీనిపై స్పందిస్తూ ఉన్నతవిద్యాశాఖ ద్వారా అవసరమైన నిధుల విడుదలకు చర్యలు చేపట్టాలని ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను ఆదేశించారు.

జిల్లాలో డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకత వుందని, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో కొన్నింటిని జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఐదు యూనిట్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరగా, దీనిపై తగిన చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును సి.ఎం. ఆదేశించారు.

జిల్లాలో పర్యాటకుల వసతుల కల్పనలో భాగంగా పర్యాటకుల కోసం హెూటళ్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావలసి వుందని సి.ఎం. చెప్పారు. జిల్లాల్లో పర్యటనలకు వచ్చే పర్యాటకులు ఆయా జిల్లాలోనే రాత్రి బస చేసేలా అనువైన వసతులు ఏర్పడాల్సి వుందని పేర్కొన్నారు.

జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్తరాంధ్ర జోనల్ ఇన్ ఛార్జి అధికారి బి.రాజశేఖర్ కూడా సమావేశంలో మాట్లాడారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.